సంపుటము 11, సంచిక 154 RegdH45.. Estd, 1925.

గోలకొండ పత్రిక

హైద్రాబాద్ శుక్రవారం 21 - 6 - 1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయా పైసలు

లోకసభకు శ్రీపార్మర్ ఎన్నిక

సిమ్లా, జూన్ 20 హిమాచల ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా॥ వై. ఎస్. పార్మర్ మహాసు ద్విసభ్య నియోజక వర్గంనుండి నేడు లోకసభకు ఎన్నికైనారు ఈ నియోజక వర్గంలోని రిజర్వుడు స్థానానికిఖూడా కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందారు హిమాచల ప్రదేశ్ కు లోకసభలోగల నాలుగుస్థానాలలో 3 కాంగ్రెస్ కు లభించినవి నాల్గవ స్థానం ఫలితం యింకా వెలువడలేదు 41 గురు సభ్యులుండే ప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో కాంగ్రెసు 21 పి ఎస్ పి 1, చిన్న జాతి సమాజ్ 2, స్వతంత్రులు 18 స్థానాల్ని పొందారు

మరో కొత్త పిరమిడ్ బయల్పడిన వైనం

కైరో, జూన్ 20 సక్కారా పిరమిడ్లకు సమీపంగా ఒక కొత్త పిరమిడ్ను అమెరికా పురాతత్వ పరిశోధకులు రెండు వారాల క్రితం కనుగొన్నట్లు ఈజిప్టు పురాతత్వశాఖ డైరెక్టర్ అబ్దెల్ హాల్మి నేడు ప్రకటించారు అది క్రీస్తు పూర్వం వెయ్యి సంవత్సరాలనాటిదనీ, చాల చారిత్రక ప్రాధాన్యమును కల్గినదనీ అనుకున్నారు. పిరమిడ్ లోపలగల శిలాశాసనాలనుబట్టి ఉత్తర ఈజిప్టు రాజు అమెనిమెను నిర్మించినట్లున్నది దాని క్రింది పరిధి 50 చదరపు మీటర్లున్నది

కొత్త పి.సి.సి. ఉపాధ్యక్షుడు అధ్యక్షుడుగా ప్రాంతీయసంఘం

తెలంగాణ కాంగ్రెసు డెలిగేట్లందరితో ఏర్పడేవైనం: ప్రత్యేకంగా కార్యవర్గం ఏర్పాటు

హంగరీ విప్లవం జాతీయోద్యమమే

ఐక్యరాజ్యసమితి ప్రత్యేకసంఘం నివేదికలో సోవియట్ సేనల దమనకాండ వివరణ

న్యూయార్కు, జూన్ 20

గత సంవత్సరం అక్టోబరు, నవంబరుల్లో హంగరీలో జరిగిన విప్లవ సంఘటనలు జాతీయోద్యమ స్ఫూర్తితో జరిగినవేనని హంగరీ సమస్యను గురించి ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి ప్రత్యేకసంఘం నేడు తన నివేదికలో వెల్లడించింది.

ఐక్యరాజ్యసమితి హంగరీ కమిటీ నేడు 2 వేల పేజీలుగల నివేదికను విడుదలచేస్తూ హంగరీ సంఘటనలు మొదటినుండి చివరివరకూ విద్యార్థులు, వర్కర్లు, సైనికులు, 'మేధావులచే నిర్వహింపబడ్డాయనీ వారిలో పలువురు కమ్యూనిస్టులు లేరా మాత్రమే కమ్యూనిస్టులనీ వివరించింది

హంగరీ విప్లవం ఆంతా అభివృద్ధి నిరోధకశక్తుల కుట్ర అనీ పాశ్చాత్య సామ్రాజ్యవాదవర్గాలు దాన్నిప్రోత్సహించాయనీ గలవాదనను యీ కమిటీ పరిశీలించి నిరాకరించింది

హంగరీ విప్లవాన్ని పరిశీలించి వివేచించడానికి ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి ప్రత్యేక కమిటీలో ఆస్ట్రేలియా, సిలోన్, డెన్మార్క్, ట్యునీషియా, ఉరుగ్వే రాష్ట్రాల ప్రతినిధులున్నారు జనవరి 10వ తేదీ యూనో తీర్మానాన్ని అనుసరించి యీ కమిటీ ఏర్పాటు చేయబడింది.

అమెరికా ప్రయివేటు ఏజన్సీ నిర్వహించే 'ఫ్రీ యూరప్' రేడియో ప్రభావం హంగరీ విప్లవంమీద ఉందన్న ఆరోపణను కూడా యీ కమిటీ నివేదిక కాదన్నది హంగరీ విప్లవం బహుశా ట్రటవలె ముందుగా తయారై ఎదుర్కొబడినదికాదు ఇటువంటి విప్లవాలే పోలెండులో జరిగాయి ఈజిప్టు సంఘటనలు తాత్కాలికంగా దృష్టిని హంగరీ సంఘటనలనుండి దూరం చేయబట్టిగాని లేకుంటే అనేకచోట్ల అట్టివిప్లవాలే సాధ్యమయ్యేవనికూడా కమిటీ నివేదికలో తెలుపబడింది.

"మొదట ప్రశాంతమైన ప్రదర్శనలరూపంలో ప్రారంభమైన ఉద్యమం హంగరీ రహస్య పోలీసు దళాన్ని విని యోగించడంతో రక్తపాతంతోకూడిన విప్లవంగా మారింది రేడియో భవనం ముందు యీ పోలీసులు అక్టోబరు 23న ప్రదర్శకులమీద కాల్పులు జరిపారు. విప్లవం విజయవంతంగా సాగుతున్నదనిపించిన కొద్దిరోజుల్లోనూ రేడియో, పత్రికలు ఎంతో స్వేచ్ఛతో వ్యవహరించాయి ఈ పరిస్థితులలో ఇమ్రీనాగీ ప్రభుత్వం పరిస్థితిని అదుపులోకి తెచ్చింది కానిచేతంలో అరాచక పరిస్థితివల్ల సోవియట్ సైన్యాలు జోక్యం కలిగించుకున్నాయని వాదించడంలో సమంజసత్వం ఎంతమాత్రం లేదు మొదటిసారి జోక్యం కలిగించుకొని సోవియటు సేనలు ఉపసంహరించుకోడం రెండోసారి జోక్యం కలిగించుకోడానికి వేసిన ఎత్తు ఇమ్రీనాగీ ప్రభుత్వం గద్దెదింపబడింది తర్వాత సోవియటు సైనికశక్తి ప్రదర్శించి మరో ప్రభుత్వం నిర్వహింపబడింది జానోస్ కాదర్ ప్రభుత్వముంటే ప్రజలకిష్టంలేదని చెప్పడానికి హంగరీలో సోవియటు సేనలు పంపిద్దంగా నిలిచి ఉండడమే నిదర్శనమౌతున్నది" అని యు.ఎన్. కమిటీ నివేదికలో స్పష్టపరుపబడింది.

కమిటీ తాను పరిశీలించిన అంశాలన్నీ అనేక డాక్యుమెంట్ల ద్వారా నిర్ధారణగిరట్లు పేర్కొంటూ అడిశాక వేలాదిప్రజలు రష్యాకువలసపంపబడ్డారనీ వారు పరిస్థితి బాగుపడ్డ తర్వాత కూడా మళ్ళీ హంగరీకి వచ్చినట్లు తెలియదనీ నివేదికలో ఉంది హంగరీ ప్రజలను తెరరించడానికే యీ వలసను రష్యాసేనలు ప్రారంభించాయని భావించబడుతున్నది

హంగరీ అంతరంగికవ్యవహారాల్లో సోవియటు రష్యా జోక్యం కలిగించడంవల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి ఐక్యరాజ్యసమితి హంగరీ కమిటీ నేడు 2 వేల పేజీలుగల నివేదికను విడుదలచేస్తూ హంగరీ సంఘటనలు మొదటినుండి చివరివరకూ విద్యార్థులు, వర్కర్లు, సైనికులు, 'మేధావులచే నిర్వహింపబడ్డాయనీ వారిలో పలువురు కమ్యూనిస్టులు లేరా మాత్రమే కమ్యూనిస్టులనీ వివరించింది

హంగరీ విప్లవం ఆంతా అభివృద్ధి నిరోధకశక్తుల కుట్ర అనీ పాశ్చాత్య సామ్రాజ్యవాదవర్గాలు దాన్నిప్రోత్సహించాయనీ గలవాదనను యీ కమిటీ పరిశీలించి నిరాకరించింది

హంగరీ విప్లవాన్ని పరిశీలించి వివేచించడానికి ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి ప్రత్యేక కమిటీలో ఆస్ట్రేలియా, సిలోన్, డెన్మార్క్, ట్యునీషియా, ఉరుగ్వే రాష్ట్రాల ప్రతినిధులున్నారు జనవరి 10వ తేదీ యూనో తీర్మానాన్ని అనుసరించి యీ కమిటీ ఏర్పాటు చేయబడింది.

అమెరికా ప్రయివేటు ఏజన్సీ నిర్వహించే 'ఫ్రీ యూరప్' రేడియో ప్రభావం హంగరీ విప్లవంమీద ఉందన్న ఆరోపణను కూడా యీ కమిటీ నివేదిక కాదన్నది హంగరీ విప్లవం బహుశా ట్రటవలె ముందుగా తయారై ఎదుర్కొబడినదికాదు ఇటువంటి విప్లవాలే పోలెండులో జరిగాయి ఈజిప్టు సంఘటనలు తాత్కాలికంగా దృష్టిని హంగరీ సంఘటనలనుండి దూరం చేయబట్టిగాని లేకుంటే అనేకచోట్ల అట్టివిప్లవాలే సాధ్యమయ్యేవనికూడా కమిటీ నివేదికలో తెలుపబడింది.

"మొదట ప్రశాంతమైన ప్రదర్శనలరూపంలో ప్రారంభమైన ఉద్యమం హంగరీ రహస్య పోలీసు దళాన్ని విని యోగించడంతో రక్తపాతంతోకూడిన విప్లవంగా మారింది రేడియో భవనం ముందు యీ పోలీసులు అక్టోబరు 23న ప్రదర్శకులమీద కాల్పులు జరిపారు. విప్లవం విజయవంతంగా సాగుతున్నదనిపించిన కొద్దిరోజుల్లోనూ రేడియో, పత్రికలు ఎంతో స్వేచ్ఛతో వ్యవహరించాయి ఈ పరిస్థితులలో ఇమ్రీనాగీ ప్రభుత్వం పరిస్థితిని అదుపులోకి తెచ్చింది కానిచేతంలో అరాచక పరిస్థితివల్ల సోవియట్ సైన్యాలు జోక్యం కలిగించుకున్నాయని వాదించడంలో సమంజసత్వం ఎంతమాత్రం లేదు మొదటిసారి జోక్యం కలిగించుకొని సోవియటు సేనలు ఉపసంహరించుకోడం రెండోసారి జోక్యం కలిగించుకోడానికి వేసిన ఎత్తు ఇమ్రీనాగీ ప్రభుత్వం గద్దెదింపబడింది తర్వాత సోవియటు సైనికశక్తి ప్రదర్శించి మరో ప్రభుత్వం నిర్వహింపబడింది జానోస్ కాదర్ ప్రభుత్వముంటే ప్రజలకిష్టంలేదని చెప్పడానికి హంగరీలో సోవియటు సేనలు పంపిద్దంగా నిలిచి ఉండడమే నిదర్శనమౌతున్నది" అని యు.ఎన్. కమిటీ నివేదికలో స్పష్టపరుపబడింది.

కమిటీ తాను పరిశీలించిన అంశాలన్నీ అనేక డాక్యుమెంట్ల ద్వారా నిర్ధారణగిరట్లు పేర్కొంటూ అడిశాక వేలాదిప్రజలు రష్యాకువలసపంపబడ్డారనీ వారు పరిస్థితి బాగుపడ్డ తర్వాత కూడా మళ్ళీ హంగరీకి వచ్చినట్లు తెలియదనీ నివేదికలో ఉంది హంగరీ ప్రజలను తెరరించడానికే యీ వలసను రష్యాసేనలు ప్రారంభించాయని భావించబడుతున్నది

హంగరీ అంతరంగికవ్యవహారాల్లో సోవియటు రష్యా జోక్యం కలిగించడంవల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి

హంగరీ విప్లవం జాతీయోద్యమమే

ఐక్యరాజ్యసమితి ప్రత్యేకసంఘం నివేదికలో సోవియట్ సేనల దమనకాండ వివరణ

న్యూయార్కు, జూన్ 20

గత సంవత్సరం అక్టోబరు, నవంబరుల్లో హంగరీలో జరిగిన విప్లవ సంఘటనలు జాతీయోద్యమ స్ఫూర్తితో జరిగినవేనని హంగరీ సమస్యను గురించి ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి ప్రత్యేకసంఘం నేడు తన నివేదికలో వెల్లడించింది.

ఐక్యరాజ్యసమితి హంగరీ కమిటీ నేడు 2 వేల పేజీలుగల నివేదికను విడుదలచేస్తూ హంగరీ సంఘటనలు మొదటినుండి చివరివరకూ విద్యార్థులు, వర్కర్లు, సైనికులు, 'మేధావులచే నిర్వహింపబడ్డాయనీ వారిలో పలువురు కమ్యూనిస్టులు లేరా మాత్రమే కమ్యూనిస్టులనీ వివరించింది

హంగరీ విప్లవం ఆంతా అభివృద్ధి నిరోధకశక్తుల కుట్ర అనీ పాశ్చాత్య సామ్రాజ్యవాదవర్గాలు దాన్నిప్రోత్సహించాయనీ గలవాదనను యీ కమిటీ పరిశీలించి నిరాకరించింది

హంగరీ విప్లవాన్ని పరిశీలించి వివేచించడానికి ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి ప్రత్యేక కమిటీలో ఆస్ట్రేలియా, సిలోన్, డెన్మార్క్, ట్యునీషియా, ఉరుగ్వే రాష్ట్రాల ప్రతినిధులున్నారు జనవరి 10వ తేదీ యూనో తీర్మానాన్ని అనుసరించి యీ కమిటీ ఏర్పాటు చేయబడింది.

అమెరికా ప్రయివేటు ఏజన్సీ నిర్వహించే 'ఫ్రీ యూరప్' రేడియో ప్రభావం హంగరీ విప్లవంమీద ఉందన్న ఆరోపణను కూడా యీ కమిటీ నివేదిక కాదన్నది హంగరీ విప్లవం బహుశా ట్రటవలె ముందుగా తయారై ఎదుర్కొబడినదికాదు ఇటువంటి విప్లవాలే పోలెండులో జరిగాయి ఈజిప్టు సంఘటనలు తాత్కాలికంగా దృష్టిని హంగరీ సంఘటనలనుండి దూరం చేయబట్టిగాని లేకుంటే అనేకచోట్ల అట్టివిప్లవాలే సాధ్యమయ్యేవనికూడా కమిటీ నివేదికలో తెలుపబడింది.

"మొదట ప్రశాంతమైన ప్రదర్శనలరూపంలో ప్రారంభమైన ఉద్యమం హంగరీ రహస్య పోలీసు దళాన్ని విని యోగించడంతో రక్తపాతంతోకూడిన విప్లవంగా మారింది రేడియో భవనం ముందు యీ పోలీసులు అక్టోబరు 23న ప్రదర్శకులమీద కాల్పులు జరిపారు. విప్లవం విజయవంతంగా సాగుతున్నదనిపించిన కొద్దిరోజుల్లోనూ రేడియో, పత్రికలు ఎంతో స్వేచ్ఛతో వ్యవహరించాయి ఈ పరిస్థితులలో ఇమ్రీనాగీ ప్రభుత్వం పరిస్థితిని అదుపులోకి తెచ్చింది కానిచేతంలో అరాచక పరిస్థితివల్ల సోవియట్ సైన్యాలు జోక్యం కలిగించుకున్నాయని వాదించడంలో సమంజసత్వం ఎంతమాత్రం లేదు మొదటిసారి జోక్యం కలిగించుకొని సోవియటు సేనలు ఉపసంహరించుకోడం రెండోసారి జోక్యం కలిగించుకోడానికి వేసిన ఎత్తు ఇమ్రీనాగీ ప్రభుత్వం గద్దెదింపబడింది తర్వాత సోవియటు సైనికశక్తి ప్రదర్శించి మరో ప్రభుత్వం నిర్వహింపబడింది జానోస్ కాదర్ ప్రభుత్వముంటే ప్రజలకిష్టంలేదని చెప్పడానికి హంగరీలో సోవియటు సేనలు పంపిద్దంగా నిలిచి ఉండడమే నిదర్శనమౌతున్నది" అని యు.ఎన్. కమిటీ నివేదికలో స్పష్టపరుపబడింది.

కమిటీ తాను పరిశీలించిన అంశాలన్నీ అనేక డాక్యుమెంట్ల ద్వారా నిర్ధారణగిరట్లు పేర్కొంటూ అడిశాక వేలాదిప్రజలు రష్యాకువలసపంపబడ్డారనీ వారు పరిస్థితి బాగుపడ్డ తర్వాత కూడా మళ్ళీ హంగరీకి వచ్చినట్లు తెలియదనీ నివేదికలో ఉంది హంగరీ ప్రజలను తెరరించడానికే యీ వలసను రష్యాసేనలు ప్రారంభించాయని భావించబడుతున్నది

హంగరీ అంతరంగికవ్యవహారాల్లో సోవియటు రష్యా జోక్యం కలిగించడంవల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తుపై విద్యామంత్రి ప్రకటన సమంజసం

పరిషత్తు పునాదులు గట్టిగాలేవని శ్రీ అబ్బూరి రామకృష్ణారావు అభిప్రాయం

హైద్రాబాదు, జూన్ 20

ఇటీవల ఏర్పరచబడిన అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తును గురించి నిరాకరించడంద్వారా రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి పి పట్టాభిరామారావు సరైనమార్గం చూపించినట్లయినదని తెలుగుభాషా సాహిత్యాభివృద్ధికిగాను స్వతంత్రమైన ఏకైకసంస్థయేర్పాటు కు- ప్రభుత్వ పరిగణన ఉండేట్లు- అనువుగా అవకాశాలను ఆయన సూచించవలసిందని విశాఖ రచయితలసంఘం అధ్యక్షుడు శ్రీ అబ్బూరి రామకృష్ణారావు నేడొక ప్రకటనలో కోరారు

తెలుగు సాహిత్యరంగములో పని చేస్తూన్న వివిధ సారస్వత సంస్థలమధ్య తేడాలనుచూపకుండా విద్యామంత్రి అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తును గుర్తించ నిరాకరించడాన్ని శ్రీ రామకృష్ణారావు అభినందించారు. జూన్ 9 న హైద్రాబాదులో యేర్పాటైన అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు తొందరపాటుతో యేర్పరచబడిన సంస్థ అని ఆయన అభిప్రాయం వెల్లడించారు దీని స్థాపనవల్ల రాష్ట్రంలోని వివిధ సారస్వత వర్గాలమధ్యగల దృక్ భేదాలు బయటపడ్డాయని ఆయన అన్నారు. విద్యామంత్రి ప్రకటనపై తిరుగు ప్రకటనచేసిన పరిషత్కార్యదర్శి శ్రీ సి వి నరసింహారావుగారి ప్రకటనలో అసంతృప్తి నిరాశలు ధ్వనించడం గమనిస్తే పరిషత్తు నిర్మాణానికేర్పాటైన పునాదులు గట్టిగా లేవని స్పష్టమౌతుందని శ్రీ రామకృష్ణారావు అన్నారు పరిషత్తుఏర్పాటు విషయంలో నిర్వాహకుల ఉత్సాహాన్ని ఆయన అభినందిస్తూ యీ విషయంలో అనవసరపు వివాదాలను పెంచవలదని ఆయన కోరారు

అసలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాహిత్య ఎకాడమీయే ఇంకా తన స్థితిని తాను నిలుపద్రొక్కు కోవలసి ఉండగా అఖిలాంధ్రీ సాహిత్య పరిషత్తు వ్యవహారంపై మనం వివాదాస్పదంగా ప్రవర్తించరాదంటూ శ్రీ అబ్బూరి రామకృష్ణారావు విద్యామంత్రి పట్టాభి రామారావు హెచ్చరిక సరైనదన్నారు

పరిశీలించడానికి నియమింపబడిన యీ కమిటీ తన నివేదికను తయారు చేసేముందు వియెన్నా, జెనీవా, రోం, లండన్, న్యూయార్కులలో మార్చి 11 నుండి ఏప్రిల్ 16 లోగా 200 మంది సాక్షులను విచారించింది

హంగరీలో ప్రజలలో పాదుకొనిపోయిన అసంతృప్తి కారణంగానే యీ విప్లవం ఏర్పడిందనీ దీనికి ప్రధాన కారణం సోవియటు యూనియన్ సరసలో హంగరీకిగల నిర్లక్ష్యస్థాయి అని కూడా కమిటీ తన నివేదికలో స్పష్టంచేసింది. హంగరీ ప్రస్తుతప్రధాని జానోస్ కాదర్ మున్నగువారుకూడా అక్టోబరు 23 విప్లవానికి ముందే హంగరీ ప్రజల అసంతృప్తిని గ్రహించి ఉన్నవారేనని యీ నివేదికలో ఉంది.

ఆకలిచావులు

జగాధ్రి, జూన్ 20

జగాధ్రి-యమునా నగర్ రోడ్డుప్రక్కన ఒకటి, సహారన్ పూర్ రోడ్డు ప్రక్కన ఒకటి రెండు మృతదేహాలను గత ఆదివారం పోలీసులు కనుగొన్నారు

వారిద్దరూ ఆర్థిక చిక్కులు ఫలితంగా ఇండ్లనువిడిచి వెళ్ళి ఆకలికి తట్టుకోలేక చనిపోయారని పోలీసులు పేర్కొన్నారు శవ పరీక్ష జరిపినప్పుడు ఆకలివలననే వారు చనిపోయినట్లు పేర్కొనబడింది

(హెచ్ టి)

అధికారబిల్లు ప్రతిపాదనకు అనుమతినిరాకరణ

కేరళ స్పీకర్ చర్య

తిరువేంద్రం, జూన్ 20

రాష్ట్ర శాసనసభలో కేరళ బేదఖలీల బిల్లును ప్రతిపాదించగోరిన రెవిన్యూ మంత్రిణి శ్రీమతి కె ఆర్ గౌరికి స్పీకర్ శ్రీ శంకరనారాయణ తంపి నేడు అనుమతిని నిరాకరించారు

శ్రీ పట్టంతానుపిళ్ళై (పి ఎస్ పి), శ్రీ బాకు (కాంగ్రెసు) యీ బిల్లు ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఈ విషయమై 45 నిముషాలపాటు చర్చ జరిగింది.

రాష్ట్ర కన్సాలిడేటెడ్ నిధినుండి రు 46,11,67,500 లను ఖర్చు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారమిచ్చే అప్రోప్రియేషనుబిల్లును ఆమోదించిన తరువాత కేరళ శాసనసభ నేడు జూలై 19 వ తేదీకి వాయిదా వేయబడింది

పన్నులు ఎగవేసిన వారి చరాస్థుల వేలం

కార్పొరేషన్‌కు అధికారమిస్తూ మునిసిపల్ చట్టాన్ని సవరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 20

మునిసిపల్ పన్నుల్ని ఎగవేసిన వారి చరాస్థులను వేలం వేయడానికి కార్పొరేషన్‌కు అధికారమిస్తూ 1955 నాటి హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టాన్ని సవరించవలసిందిగా నేడిక్కడ సమావేశమైన హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించినది.

రద్దుచేయబడిన 1950నాటి హైద్రాబాద్ మునిసిపల్ చట్టంక్రింద కార్పొరేషన్‌కు అట్టి అధికారం ఉండేది కాని కొత్త చట్టంలో ఈ అంశాన్ని గురించి ఏమీ పేర్కొనబడకపోవడం వలన పన్నులు ఎగవేసే వారినుండి బకాయిల్ని వసూలుచేయడం చాల కష్టమవుతున్నది

మేయర్ శ్రీ వి కిషన్‌లాల్ అధ్యక్షతలో సమావేశమైన కార్పొరేషన్ సుల్తాన్‌బజారులోని రాణిగంజ్‌లో తన కుమార్తె స్వర్గీయ సులోచనపేరుపై వరనమంత్రిశాన్ని నిర్మించడానికై శ్రీమతి సి అమృతలక్ష్మి అమ్మాళ్ ఇవ్వజూపిన రు 3,000 విరాళాన్ని స్వీకరించడానికి నిర్ణయించినది

నగరంలో మృతదేహాల్ని తగలెట్టడాన్ని సక్రమపర్చడానికి ఆరోగ్య కమిటీ సూచించిన ఉపాయాలన్ని కార్పొరేషన్ ఆమోదించినది

ప్రశ్నోత్తరాల అనంతరం "ఫ్లూ" నిరోధానికి కార్పొరేషన్ తీసికొంటున్న చర్యల్ని కమిషనర్ వివరించారు వ్యాధి అంత తీవ్రంగాలేదనీ, యింతవరకూ నగరంలో ఎవరూ రానివలన చనిపోలేదనీ ఆయనన్నారు

కార్పొరేషన్ కార్యదర్శి ప్రశ్నలకు జవాబిస్తూ నగరంలోని సిమెంట్ రోడ్లు సక్రమంగా పరిరక్షించబడే టట్లు కార్పొరేషన్ శ్రద్ధ వహిస్తుందన్నారు (యు పి ఐ)

బుగ్గారం నియోజకవర్గం ఎన్నికల పిటిషన్ విచారణకు శ్రీ ఉమాపతిరావు నియామకం

హైద్రాబాద్, జూన్ 20

బుగ్గారం నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన శ్రీ మోహన్ రెడ్డి ఎన్నిక చెల్లదంటూ శ్రీ ఎస్. మురళీధరరావుపెట్టుకొన్న పిటిషన్ విచారణకు హైద్రాబాద్ నగర సివిల్ కోర్టు అడిషనల్ చీఫ్ జడ్జి శ్రీ కె ఉమాపతిరావు సభ్యుడుగా ఎన్నికల ట్రిబ్యునల్‌ను ఎన్నికల కమిషన్ నియమించినది

ఆర్థికమంత్రి బొంబాయి ప్రయాణం

హైద్రాబాద్, జూన్ 20

ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి 21 వ తేదీన బొంబాయికి ప్రయాణమై వెడుతున్నారు రిజర్వుబ్యాంకు భవనములో జరిగే ఆర్థిక మంత్రుల సమావేశానికి హాజరగుటకు, అమ్మకం పన్నుల అధికార్లతో చర్చలు చేయటానికి యీ పర్యటన ఉద్దేశించబడింది జూన్ 25వ తేదీన తిరిగి ఆయన హైద్రాబాదుకు వస్తారు

సహకార సంస్థలద్వారా ధాన్య సేకరణ, ఎగుమతుల నిర్వహణ

కేంద్రప్రభుత్వ సూచనప్రకారం త్వరలో సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ ఏర్పాటు

హైద్రాబాద్, జూన్ 20

దేశంలోని సహకార మార్కెటింగ్ సొసైటీలకు తమ తరఫున ధాన్యం సేకరించే బాధ్యతను దత్తం చేయాలని భారత ప్రభుత్వం భావిస్తున్నది. ఈమధ్య కేంద్రాహారమంత్రి యీప్రక్కలకు వచ్చినప్పుడు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు యీ సూచనను తెలియజరిచారట

ఈప్రతిపాదనప్రాతిపదికగా గైకొని ప్రభుత్వం తరఫున సహకార సంస్థలు ధాన్యాన్ని సేకరించేవిషయాన్ని నేడు జరిగిన రాష్ట్రసహకార మార్కెటింగ్ సొసైటీల ప్రతినిధుల సమావేశంలో చర్చించారు రాష్ట్ర సహకారశాఖా మంత్రి నవాబ్ మెహదీ నవాజ్ జంగ్, వ్యవసాయమంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి అయాశాఖల ప్రధానాధికారులు చర్చలకు హాజరయ్యారు

ఈ సమావేశంలో జరిగిన చర్చల వర్తమానస్థానంగా ఫలువురు సహకార సంస్థలద్వారా ధాన్య సేకరణ జరిగినా చాలా కష్టనష్టాలున్నాయని తెలిసినట్లు తెలుస్తున్నది. అయినా ప్రభుత్వం సహేతుకమైన పరతులనువిధించేట్లయితే ధాన్యసేకరణ బాధ్యతను సహకార మార్కెటింగ్ సొసైటీలు చేపట్టడానికి సంసిద్ధంగాఉన్నట్లు ప్రతినిధులు అభిప్రాయం వెల్లడించారు

ధాన్యం ఎగుమతి వ్యవహారంపై కూడా చర్చలు

నేడు జరిగిన యీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి వ్యవహారం కూడా చర్చింపబడింది ఇతర రాష్ట్రాలకు విదేశాలకు యీ ఎగుమతి సహకార వ్యవస్థద్వారానే జరగాలని ప్రతిపాదించబడింది

ఆంధ్రప్రదేశ్‌లో మిగులుగాఉండే ధాన్యంఅమ్మకానికి పీలైనమార్కెట్లు ఉన్నవోలేవో పరిశీలించి వచ్చేందుకు లర్మా, సిలోన్ దేశాలకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని యీ సమావేశంలో తాత్కాలికంగా నిర్ణయింపబడింది.

ఒక్క ఆహార ధాన్యాల విషయంలోనేకాక పొగాకు, పసుపు, మిర్చి, ఉల్లిపాయలు, వేరుసెనగ, ఇనుము, ప్రత్తిగింజలు మున్నగువాటిలోకూడా ఆంధ్రప్రదేశ్ మిగులు ప్రాంతమే

రాష్ట్రంలోని ప్రతి ప్రధాన వ్యాపారపైరు విషయంలో వ్యాపార విశేషాలను ఆలోచించి ప్రభుత్వానికి తెలియజెప్పడానికి ఒక సలహాసంఘం ఏర్పాటు కావాలని నేటి సమావేశంలో సూచించబడింది ఇనుము, ఉక్కులకు చెందిన వ్యవసాయ కోటాల పంపిణీనిగూర్చి కూడా యీ సలహా సంఘాలు ప్రభుత్వానికి సిఫారసులు చేస్తాయి వ్యవసాయదారులు,వ్యాపారస్తులు, అధికారుల ప్రతినిధులు యీ సలహా సంఘాల్లో ఉంటారు

పసుపుధర

రాష్ట్రంలో ప్రధానమైన వ్యాపార పంట పసుపునకు ధరపడి పోవడంమీద నేడు చర్చజరిగింది 500 సాన్ల పసుపు ధర రు 500 నుండి 70 రూపాయలకు పడిపోయిందని తెలుపబడింది ఇంత ఘోరంగా ధరపడి పోవడానికి కారణాలనువిచారించాలని రాష్ట్రమార్కెటింగ్ అధికారులకు ఆదేశాలివ్వబడ్డాయి.

ఇక వ్యవసాయ రంగంలో సహకార వ్యవస్థలకు ప్రభుత్వం యివ్వదలచిన ప్రాధాన్యం దృష్ట్యా ఇనుము, ఉక్కు పంపిణీ బాధ్యత కూడా వాటిపై పెట్టబడుతున్నందున నమోదైన స్టాకిస్టులుగా సహకార సంస్థలను పరిగణించాలని చర్యలు తీసుకోడానికి తలపెట్టబడింది గ్రామప్రాంతాల్లో పంపిణీకోసం రాష్ట్రానికు సిమెంటుకోటాలో కొంత భాగం సహకార సంస్థలకు కేటాయించాలని సహకార సంస్థల ప్రతినిధులు యీ సమావేశంలో సూచించారు పొగాకు పంటకు చెందిన వ్యవహారాల్లో రైతులకు సాయపడేందుకు పొగాకు పంట ప్రాంతాలలో సహకారసంఘాలస్థాపన విషయంకూడా ఆలోచనకు తీసుకోబడింది

సహకార సంఘాలద్వారా విదేశాలకు చేరు సెనగను ఎగుమతి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతిని సాధించాలని యీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించేందుకు జరిగిందికూడా

జిల్లా మార్కెటింగ్ సొసైటీల కార్యకలాపాలను సమన్వయపరచి వ్యవసాయోత్పత్తుల యెగుమతుల నిర్వహణకై త్వరలో రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ ఏర్పాటునకు తలపెట్టబడింది

నగరంలో మరో 123 గురికి ఫ్లూ

మొత్తం 916 గురికి ఆసుపత్రులలో చికిత్స

హైద్రాబాద్, జూన్ 20

నేడు కొత్తగా 123 మంది ఇన్ఫ్లూయెంజా సోకిన రోగులను నగరంలోని వివిధ ఆసుపత్రులలో చేర్చుకోవడం జరిగింది మరో 88 కేసులకు ఔట్ పేషంటులుగా చికిత్స చేస్తున్నారు

వీటితో మే 28 నుండి మొత్తం 916 మందికి ఆసుపత్రులలో చికిత్స చేస్తున్నారు అందు 561 గురు డిశ్చార్జి చేయబడినారు చాల కేసులలో చికిత్సను తొందరగా ప్రారంభిస్తే వ్యాధి త్వరలో తగ్గిపోవడం గమనించబడింది.

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేటి సమావేశంలో కమిషనర్ శ్రీ ఎన్ దుర్గయ్య ఈ విషయమై ఒక నివేదికను సమర్పిస్తూ ఆరోగ్యకమిటి సభ్యులు సహకారంతో కార్పొరేషన్ ఉద్యోగులు 'ఫ్లూ' నిరోధానికి అన్ని విధాల చర్యల్ని గైకొంటున్నట్లు పేర్కొన్నారు 'ఫ్లూ' సోకిన ప్రాంతాలలో వారు తరచు సర్వటిస్తున్నారు.

ఉభయ పి. సి. సి.ల కార్యవర్గ సమావేశంలో విస్తృత పి.సి.సి నియమావళి పరిశీలన

హైద్రాబాద్, జూన్ 20

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇంట ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు అధ్యక్షతలో నేడు ఆంధ్ర, హైదరాబాద్ (తెలంగాణ) ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాల సంయుక్త సమావేశము జరిగినప్పుడు మొత్తం రాష్ట్రానికి విస్తృత పి సి సి కి ముసాయిదా నియమావళి పరిశీలించబడింది. హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి, ఉభయ పి సి సి ల కార్యవర్గ సభ్యులు హాజరైనారు

విస్తృత పి సి సి నియమావళిని ఆమోదించి కొత్త అధ్యక్షుడు, కార్యనిర్వాహకవర్గ సభ్యులను ఎన్నుకోవడానికి ఆంధ్ర,హైద్రాబాద్ పి సి సి ల సంయుక్త సమావేశాన్ని జులై 14 వ తేదీన జరపాలని కార్యవర్గాల సంయుక్త సమావేశం నిర్ణయించింది

నియమావళి వివరాలు

నూతన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ముసాయిదా నియమావళితో తెలంగాణ ప్రతినిధులందరితో తెలంగాణ ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ యేర్పాటు కల్పించబడింది ఎ పి సి సి కార్యవర్గంలోని తెలంగాణ సభ్యులు తెలంగాణప్రాంతీయకాంగ్రెసుకమిటీ కార్యవర్గసభ్యులుగా ఉంటారు తెలంగాణ ప్రాంతంనుండి నియమించబడే ఎ పి సి సి ఉపాధ్యక్షుడు తెలంగాణ ప్రాంతీయ కాంగ్రెసుకమిటి(టి ఆర్. సి సి) కి అధ్యక్షుడుగా

దేశంలో నిజమైన ఆహారకొరత లేదు

కలకత్తాలో శ్రీ కృష్ణప్ప వివరణ

కలకత్తా, జూన్ 20

దేశంలో నిజమైన ఆహారపు కొరత లేనేలేదు. కేంద్ర డిప్యూటీ ఆహార మంత్రి శ్రీ ఎం వి కృష్ణప్ప నిన్న అన్నారు ప్రజలలో మాత్రం కొరతతత్వం ఒక భయోత్పాతము పర్వాపైదకూడా ఆయనన్నారు ధరల్లో పెరుగుదల ఇప్పుడు క్రమముగా తగ్గుతున్నదనికూడా కృష్ణప్ప తెలిపారు.

అస్సాం, త్రిపురా పర్యటన ముగించుకొని డంపం విమానాశ్రయం చేరిన శ్రీ ఎం వి కృష్ణప్ప పశ్చిమ బెంగాల్‌లో ఆహారపు కొరత రైల్వేల రవాణాలోపం వల్ల ఏర్పడుతున్నదన్నారు నాల్గు నెలలక్రిందే ఆంధ్రనుండి నష్టయిలు సరిగా అందని కారణానకూడా పరిస్థితి విషమించిందని కృష్ణప్ప తెలిపారు ఈలోగా ధాన్యం నిల్వ చేయాలన్న తత్వం కొందరిలో ఏర్పడిఉండవచ్చుననికూడా ఆయన అన్నారు

ఈ యేడాది 281 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయబడినట్లాయన వివరించారు కూడా

కలకత్తాలో 119 మంది మృతి

ఇన్‌ఫ్లుయెంజాకు బలి

కలకత్తా, జూన్ 20

కలకత్తాలో ఇన్‌ఫ్లుయెంజావ్యాధి తీవ్రంగా వ్యాపించిపోస్తున్నది నిన్న 10 మంది చనిపోయారు మొత్తము కలకత్తాలో యీ వ్యాధికి ఇప్పటికి బలి అయినవారు 119 మంది.

బిహార్‌లో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి సోకిన నాటినుండి యిప్పటికి 5 మంది చనిపోయారు.

టాంకర్లు ఢీకొని 20 మంది మృతి

పదినుండికి శరీరం కాలి

ప్రమాదం

బెస్సా, పశ్చిమఫ్రాన్స్, జూన్ 20

నిన్న ఉదయం బ్రిగూనీ తీరములో ఇందు టాంకర్లు ఢీకొన్నందువల్ల ఏర్పడిన ప్రమాదంలో 9 మంది తక్షణ చనిపోయారు మరో 10 మందికితీవ్రంగా ఒళ్ళు కాలిపోయింది మరొక పది మంది ఏమైపోయిరో కాస్తాంజడలేదు

హైద్రాబాద్ పాలిటెక్నిక్

సివిల్, మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగులలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదింపబడిన మూడు సంవత్సరముల డిప్లొమా కోర్సును హైద్రాబాదు పాలిటెక్నిక్ నడుపుతున్నది ఈకోర్సు యొక్క మొదటి సంవత్సరం కరగతిలో ప్రవేశంకొరకై లెక్కలు ఐచ్ఛిక విషయంగా తీసుకొని హెచ్ యస్ సి, పరీక్ష గాని లేదా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే పరిగణింపబడి హెచ్ యస్ సి తో సమానమైన మరొక పరీక్షలోగాని ఉత్తీర్ణులై వుండి 19 సంవత్సరములలోపు వయస్సులోవున్నట్టి విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి

దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది 1957 జులై 10 దరఖాస్తు ఫారాలను నాంపల్లి స్టేషన్ రోడ్డులో రెవిన్యూబోర్డు కార్యాలయానికి ఎదురుగా వున్న శ్రీనగర్ అర్బరీ ఫార్మాకాలేజ్ కార్యాలయంలో సాధారణంగా కార్యాలయాలు పని చేసే రోజులలో ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 4 గంటల లోపల 4 ఆణాలు చెల్లించి పొందవచ్చును

సయ్యద్ అబ్దుల్ ఖయూమ్ ఖాన్
ప్రిన్సిపాల్
హైద్రాబాద్ పాలిటెక్నిక్

మదినదర్‌బార్ అగర్‌బత్తి



బిజినెస్

అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

హేవళంబి నం॥ జ్యేష్ఠ బు॥ నవమి పూర్తి ఉదా ప 2.3 రా వ 3.7 మొ 4.51 వ దక్షిణాయన దే, త్రిమ్యున్నక్రి 1957 జూన్ 21 శుక్రవారము శాలివాహనశకం తేదీ: (31 3.1879)

మంచి పుస్తకం కూటం

ఇది మంచి పరీక్షా సమయము ఒక ప్రవాహం మనుపటినుంచి వస్తున్నది దానినిక్కడ ఇప్పుడు ఆపుచేయకపోతే ఇక ఐదేండ్లవరకు యేమీ చేయజాలము ఈ అవకాశాన్ని జారవిడువరాదు. ఎన్నికలైనవిదప కాంగ్రెసు వారినీ యితరపక్షాల వారినీ మనము సాయమడిగెదము. కాని మన క్రాంతి కాంగ్రెసువలన, ప్రజాసోషలిస్టు పార్టీవలన లేక మరే పార్టీవలన గానీ వచ్చేదికాదు వారందరికీ అధికారప్రాప్తి ద్వారా చేయదగిన దాని మీదనే నమ్మకం వున్నది ఆ భావనలోనుంచి ముక్తి పొందనిదే క్రాంతి సంభవముకాదు. ఆ విధంగా ముక్తిపొందినవారి మండలి ఒకటి ఏర్పడితే, దాని పరిణామం చాల బాగా వుంటుంది.

— వినోబా.

గోలకొండ పత్రిక

పోస్ట్. నెం. 3280

1957 జూన్ 21

శుక్రవారము

మన దేశములో ప్రాథమిక విద్య

మన దేశములో చదువను, వ్రాయను నేర్చినవారి సంఖ్య చాల స్వల్పము. అక్షరాస్యులైనవారు మన దేశమున నూటికి పన్నెండుమందికన్న యెక్కువలేరను సత్యము అందరికి తెలిసినదే. కొన్ని రాష్ట్రాలలో అక్షరాస్యులసంఖ్య హెచ్చుగా నున్నది. తిరువాన్కూరు ప్రాంతమున నూటికి తొంబదిమంది అక్షరాస్యులైయున్నారు. ఈ విధముగా పరిశీలించినప్పుడు మన ఆంధ్ర ప్రదేశ్‌లో అక్షరాస్యులైన వారిసంఖ్య మరింత తక్కువగా మండుననితోచుచున్నది. బహుశా అది నూటికి పదికన్న మించకపోవచ్చును. ఇటువంటి పరిస్థితులలో భావితరముల విద్యను గూర్చి ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరము కలదు.

మనది వయోజన వోటింగ్ పద్ధతిమీద ఆధారపడిన ప్రజాస్వామికము. దేశములో వయోజనులైన స్త్రీ, పురుషులందరికి అవసరమైన కనీసవిద్య మరియు తమ హక్కులు మరియు బాధ్యతలనుగూర్చిన విజ్ఞానము లభింపజేయబడుట అవసరము. లేకపోయినచో భారత ప్రజలు తమ పౌర బాధ్యతలను సక్రమముగా నిర్వహించజాలరు కావున నేమన రాజ్యాంగము ప్రకారము అను మరియు పదునాలుగు సంవత్సరాలమధ్య వయసు కలిగిన బాలబాలికలందరికిని ప్రభుత్వము ఉచిత విద్యాబోధనకు అవకాశాలు కలిగించు బాధ్యతను స్వీకరించినది. రాజ్యాంగము అమలులోనికివచ్చిన పది సంవత్సరాలలో యీ కర్తవ్య నిర్వహణకు అవసరమైన యేర్పాటులను ప్రభుత్వము చేయించవలసియుండును. అనగా మరొక అయిదు సంవత్సరాలలో అనేకు హిమాచల పర్యంతమైన యావద్భారతమునందలి ఆరు మరియు పదునాలుగు సంవత్సరాల మధ్య వయసు కలిగిన బాలబాలికలందరికి, ప్రాథమిక విద్యాభ్యాసముకొరకు అవకాశాలు కలిగించు యేర్పాటులు పూర్తి కావలెనన్నమాట ఇది రాజ్యాంగము విధించిన బాధ్యత

భారత ప్రభుత్వము యీ సంవత్సరము జులై నెల 1 వ తేదినుండి అఖిల భారత ప్రాథమిక విద్యాకౌన్సిల్ నొకదానిని యేర్పాటు చేయగలదని వార్తలు ప్రకటితమైనవి భారత రాజ్యాంగము విధించిన పై బాధ్యతను నిర్వహించుటలో ప్రభుత్వమునకు అవసరమైన సలహాలను యిచ్చుట యీ కౌన్సిల్‌యొక్క కర్తవ్యము కాగలదు మొత్తము మీద దేశములో 1960 వరకు ప్రాథమిక విద్యావ్యాప్తికి సంపూర్ణమైన అవకాశాలు కలిగించ బడగలవని ఆశించుచున్నాము

ఈ విషయమై యిప్పటివరకు జరిగిన పని ఆంధ్ర ప్రదేశ్‌లోను అందు ముఖ్యముగా తెలంగాణమునందు సమీక్షించుకొనుట యీ సందర్భమున చాల ముఖ్యము. తెలంగాణ జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య ప్రవేశపెట్టబడినది. కాని రాబోవు అయిదు సంవత్సరాలలో జరుగవలసిన పనినిగూర్చి ఆలోచించినప్పుడు, ఇంతవరకు సాధించిన అభివృద్ధి చాల పరిమితమైనదనియే చెప్పవలసియున్నది. అందుచేత యీ అయిదు సంవత్సరాలలో చేయవలసిన కృషి చాలగలదు. తెలంగాణములోని ప్రస్తుత ప్రాథమిక పాఠశాలల పరిస్థితి యెంతయో అభివృద్ధి చేయవలసియున్నది. అనేక పాఠశాలలలో తగిన సంఖ్యలో, తగిన అర్హతగల ఉపాధ్యాయులు లేరు. అందువలన యీ పాఠశాలలవలన తగిన ఉపయోగము జరుగుటలేదు. ఒక ఉపాధ్యాయుడు మాత్రమే గల పాఠశాలలవలన తగిన ప్రయోజనము కలుగుటలేదు. ఒక ఉపాధ్యాయుడు మాత్రమే గల పాఠశాలలు సక్రమముగా పనిచేయుటలేదనికూడ తెలియుచున్నది. ఈ పాఠశాలలు పేరుకు మాత్రమే కాగిదము అస్తిత్వము కలిగియున్నవని మాకు అనేక వార్తలు అందినవి. అందుచేత ప్రస్తుత ప్రాథమిక పాఠశాలలలో అవసరమైన అభివృద్ధి సంస్కరణలు గావించి, ప్రాథమిక విద్యావ్యాప్తికి యితోధిక కృషి గావించుట అవసరమైయున్నది.

పగటిదొంగ అరెస్టు

పంజగుట్ట, బేగంపేట ప్రాంతాల చోరీల్లో ముఖ్యుడు

హైదరాబాద్, జూన్ 20

ఒక వ్రేలిముద్ర ఆధారం చేసుకొని సిటీ క్రయింభాఖ పోలీసులు అసిస్టెంటు కమీషనర్ శ్రీ ఎన్ ఎన్. మూర్తి నాయకత్వాన వలియుద్దీన్ అను ఒక పగటి దొంగను పట్టుకున్నారు. ఈతడు పంజగుట్ట, బేగంపేట ప్రాంతాలలో అనేక పగటి దొంగతనాలు చేశాడు.

ఈతనివద్ద పోలీసులకు రెండు రేడియోసెట్లు, అనేక విలువైన చీరెలు, రు 2 వేలు విలువ చేసే ఇతర వస్తువులు దొరకాయి.

ముఖ్యంగా యీ వలీయుద్దీన్ ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరము నగరానికి కొత్తగా వచ్చిన ఆంధ్ర ఉద్యోగుల ఇండ్లలోనే దొంగతనములు చేస్తూవుండేవాడు

సైకిల్ దొంగల అరెస్టు

నిన్ననే కాచిగూడా వద్ద మహ్మద్ మహమూద్ అనే సైకిల్ దొంగకూడా అరెస్టు చేయబడ్డాడు అతని వద్ద దొంగిలింపబడిన ఆరు సైకిళ్ళు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, మోతీసింగ్ అను మరొకనిని అరెస్టు చేయగా మరో మూడు సైకిళ్ళు లభించాయి

సైకిల్ దొంగల కోసం కాపుంచిన కృషిలో పోలీసుల వద్ద యిప్పటికి దొంగిలించబడిన సైకిళ్ళు 24 వరకూ చేరినట్లయి నాటి విలువలు చెప్పి తమవిగా పోలీసు అధికారులకు విశ్వాసం కల్పించి వాటి యజమానులు వాటిని కొనిపోవచ్చు.

ఎలా ఊహించినా కాశ్మీర్‌లో పాకిస్థాన్‌కు స్థానం లేదు

హెల్సింకిలో విలేఖరులగోష్ఠి యందు ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

హెల్సింకి, జూన్ 20

భారత ప్రధాని శ్రీ నెహ్రూ యిక్కడ ఒక విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ 'నా అభిప్రాయంలో సూయజ్ కాలువద్వారా అన్నిదేశముల నౌకలను ప్రయాణం చెయ్యనివ్వాలి' అని తెలియబరిచారు 1888 ఒడంబడికకు ఇదే సరైన అర్థం అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు

సూయజ్ కాలువ వినియోగంపై ఈజిప్టు ప్రభుత్వం కావించిన ప్రకటన సమస్యకు సంతృప్తికరమయిన పరిష్కారమార్గంగా తోస్తున్నప్పటికీ ఇతర రాజ్యాలతో సమాలోచనలకు సాధ్యమయినంత అవకాశం కూడా కల్పిస్తున్నట్లు నెహ్రూ తెలిపారు 1888 ఒడంబడికను పూర్తిగా మన్నించడానికి ఈజిప్షియన్లు సంసిద్ధంగా ఉన్నారని, యిక ఆ ఒడంబడికను వ్యాఖ్యానం చేయాలన్నప్పుడు వారు అంతర్జాతీయకోర్టునిర్ణయానికి బద్ధులై ఉంటారనీ కూడా నెహ్రూ అన్నారు.

ప్రధాని నెహ్రూ తన విలేఖరుల గోష్ఠిలో ప్రపంచ తీవ్రతరమైన ఆస్థితో ఉన్న అన్ని సమస్యలనూ ప్రస్తావించారు.

నిరాయుధీకరణ

నిరాయుధీకరణ సమస్యను ప్రస్తావించి ప్రధాని నెహ్రూ ఈ విషయంలో సంపూర్ణమయిన పరిష్కారము లభిస్తుందనుకోడం భ్రమ అన్నారు ఒక్కొక్కసారి ఒక్కొక్క విషయానికై ప్రయత్నం చేయాలి ప్రతి ప్రయత్నమూ రెండోఘట్టానికితోడ్పడేదిగా ఉండాలి ఇప్పుడాలోచించవలసినవిధమఘట్టం నూక్లియర్ ప్రయోగాల నిలుపుదల. అణ్వస్త్ర ప్రయోగాలు తప్పకుండా మానవజాతికి ప్రమాదకారులుగా పరిణమిస్తాయని నెహ్రూ ప్రకటించారు

ఒకవిలేఖరి నిరాయుధీకరణ విషయంలో ఢిల్లీలోఅగ్రరాజ్యాలసమావేశం ఏర్పాటు చేయాలని నెహ్రూకు సూచించగా ఆయన నిరాకరిస్తూ అది నా పని కాదు, వీలయితే సాధ్యమైనన్ని తీరుల నేను సాయపడగలవాడనే గాని సమావేశం ఏర్పాటుచేయజాలననీ, వారి సమావేశం ఢిల్లీలో గాని మరెక్కడగాని ఏర్పాటు చేసుకోవచ్చుననీ పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ భారత విదేశాంగ విధానాన్ని ప్రస్తావించి తటస్థం అనే పదం యుద్ధకాలానికి సంబంధించింది మాత్రమే కనుక ఆ పదం వాడడంకన్న కూటములతో సంబంధంలేని స్థితిని తెలుపడమంచిదనీ ఇండియాకు ఏ కూటములతోనూ సంబంధంలేదనీ అన్నారు. అయితే కూటములతో సంబంధం లేకపోవడం సైనిక విషయాల్లోనేగాని, ఆర్థిక వ్యాపార రంగాల్లో మాత్రం కాదని కూడ నెహ్రూ స్పష్టం చేశారు.

సైనిక కూటములు

ప్రధాని నెహ్రూ సైనిక కూటములను గురించికూడా ప్రస్తావించి యీ తీరు సమయాల్లో మరింత నికృష్టమైనరీతి యుద్ధం అవలంబింపబడుతున్నదనీ అదే విద్వేష ప్రచారమనీ అన్నారు. ప్రపంచ సమస్యలపట్ల నైతిక దృష్టితో ఆలోచించే నేర్పు ప్రదర్శించాలంటూ ప్రధాని నెహ్రూ యీరోజుల్లో యీ నాడు ప్రథమ ప్రపంచ సంగ్రామ కాలానికి ముందున్న సమస్థితి లేదన్నారు. కొత్త సమస్థితిఏకీ ఏర్పాటు కాలేదని కూడా ఆయన పేర్కొన్నారు.

కామన్వెల్తు సంబంధాలు

ఒక విలేఖరి ప్రధాని నెహ్రూను నూయజ్ సంఘటనలవల్ల కామన్వెల్తు సంబంధాలేమన్నా దెబ్బతిన్నాయా అని ప్రశ్నించాడు దానిపై ప్రధాని నెహ్రూ కామన్వెల్తు ప్రధానుల సమావేశపు ప్రాముఖ్యాన్ని వెల్లడించారు కామన్వెల్తు ప్రధానులు ఒకచోటజేరి వివిధ సమస్యలమీద తమ తమ అభిప్రాయాలను పరస్పరం తెలియజెప్పుకోవాలి కాని ఏ విధమైన ఒడంబడిక కోసం బలవంతం చేయబడరాదు అని ఆయన ప్రస్తావించారు- కామన్వెల్తు సమావేశాన్ని అంతః కూటమి, బహిః కూటమిగా విడదీయదలిస్తే మాత్రం బహిః కూటమిగా ఉండేకార్యాలు అంగీకరింపబోవని నెహ్రూ అన్నారు-

ప్రధాని నెహ్రూ ఇండియా ఎదుర్కోవలసి వస్తున్న అనేక సమస్యలను ఆర్థిక సాంఘిక వ్యవహారాలను కూడా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. భారత దేశంలో గ్రామీణ వ్యవస్థను విప్లవీకరించడానికి జరుగుతున్న కమ్యూనిటీ ప్రాజెక్టు, కృషిని నెహ్రూ అభినందించారు.

కాశ్మీరు సమస్య

కాశ్మీర్ సమస్యను ప్రస్తావించి భారత ప్రధాని నెహ్రూ ఏ విధంగా చూచినా కాశ్మీరులోనిలేకుక్క పాకిస్థాన్‌కు లేదని ప్రకటించారు- కాశ్మీర్‌లో ముస్లిం జనాభా 70 శాతం ఉందన్న విషయం ఒక్కటి తప్ప పాకిస్థాన్‌కు వేరే వాదనకు సావకాశం లేదు- కాశ్మీరుతం జాతీయకను నిర్ధారిస్తుందని మేము అంగీకరించడము అని నెహ్రూ అన్నారు

భారత దేశములో లీనీకరణకు నైతికంగా, రాజ్యాంగ బద్ధంగా న్యాయరీత్యా కాశ్మీర్ అంగీకరించింది. ఇలాగే సుమారు 500 స్వదేశీ సంస్థానాలు అంతకుముందు ఇండియాలో కలిశాయి. ఉభయదేశాలూ కలిసి కాశ్మీరులో ప్లెబిసైటువిషయం చర్చించుకొని నిర్ధారించు కొంటాయన్న బహుశ్రుతి నమతి తీర్మానాలను పాకిస్థాన్ ఎగ్గడు పాలించింది గనుకనే అని ప్రధానినెహ్రూ ప్రశ్నించారు.

గత రెండేళ్ళుగా 40 లక్షల రూపాయ పాకిస్థాన్ కొండితీకుల బరువు భారం కూడా భారతదేశంనెత్తిన పడినట్లు ప్రధానినెహ్రూ వివరించారు

గోవా ప్రసక్తి

గోవా సమస్యను కూడా నెహ్రూ ప్రస్తావించారు. ఈ నాటికి ఎంత తీవ్రం పనికిరాని బూజుపట్టిన పాత పద్ధతులను గోవా ప్రభుత్వం అనుసరిస్తున్నదని నెహ్రూ అన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడామంటే మొత్తం భారత దేశాన్ని దృష్టిలో ఉంచుకొనే పోరాడాము ఎంతో చక్కగా స్థాపించి వారితో ఒడంబడిక కుదిరింది. ఇప్పుడు పుదుచ్చేరిని ఫ్రెంచి సంస్కృతి నిలయం కావించాము కూడా అని నెహ్రూ అన్నారు.

కేరళ ఎన్నికలు

ఫిన్‌లండ్ రాజధాని నగరంలో జరిగిన విలేఖరుల గోష్ఠిలో కేరళలో కమ్యూనిస్టులు అధికారానికి ఎన్నుకోబడిన విషయం కూడా ప్రశ్నకు వచ్చింది.

శ్రీ నెహ్రూ ఇలా అన్నారు.

"కేరళలో గెలిచినది కమ్యూనిస్టు పార్టీ అన్నవిషయం కాదు ప్రధానం మాపార్టీ ఓడిపోయింది. ఇదీ అసలు ముఖ్యాంశం. ఎందుకు ఓడిపోయిందీ ఇదివరకు కేరళలో అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీ అక్కడి ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకొన్నది. కాబట్టి ప్రజలు కమ్యూనిస్టులకు అనుకూలంగా ఓట్లిచ్చారనడం కన్న కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓట్లిచ్చారనడం సమంజసం"

ఆయన తన ఫిన్‌లండ్ పర్యటన చాలా సుఖంగా జరిగినందుకు కృతజ్ఞతలు తెలిపారు

శ్రీ వి. బి. రాజు ఎన్నిక చెల్లదని దరఖాస్తు

హైదరాబాద్, జూన్ 20

రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ మంత్రి శ్రీ వి బి రాజు అనకాపల్లి నియోజక వర్గం నుండి ఎన్నికైనందుకు భంగం చేస్తూ ఆయనతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన శ్రీ వంజేమాతరం రామచంద్ర రావు ఎన్నికల కమిషన్ ముందు దరఖాస్తు పెట్టుకున్నారు.

ప్రధాని నెహ్రూ ఆస్లో ప్రయాణం

హెల్సింకి, జూన్ 20

భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఫిన్‌లండులో రెండుదినాలపర్యటనను ముగించుకొని యీ ఉదయం విమానంలో నార్వే రాజధాని నగరం ఆస్లోకి వెళ్లారు విమానాశ్రయంలో ఆయనకు ఘనమయిన వీడ్కోలివ్వబడింది.

కాలువనీటి తగాదా

నదీజలాల వినియోగ ప్రాధాన్యాన్నిబట్టి పరిష్కరించాలని న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయం

న్యూయార్క్, జూన్ 20

సింధునదీ జలాల విషయమై ఇండియా పాకిస్థాన్ దేశాలమధ్య జరుగుతున్న రాయబారాల విషయమై న్యూయార్క్ టైమ్సు పత్రిక తన సంపాదకీయం ఒకదానిలో చర్చిస్తూ ఈ నీటి సమస్య లక్షలాది ప్రజల జీవితాలకు సంబంధించినది కావటమే దానిలో ముఖ్యాంశమని పేర్కొన్నది-

'సింధునదీ జలాలు' అన్న శీర్షిక క్రింద వ్రాసిన ఆ సంపాదకీయంలో ఇట్లా ఉన్నది

సింధునదీ జలాల సమస్యను ఇండియా, పాకిస్థాన్ లు మధ్యస్థాయిగా పరిష్కరించే చర్చలను అంతర్జాతీయ అభివృద్ధి, పునర్నిర్మాణ విషయాల బ్యాంకు తిరిగి ప్రారంభించింది 1952 నాటినుంచీ అప్పుడప్పుడు ఈ సమాలోచనలు సాగుతూనే ఉన్నవి-

ఇప్పుడు వివాదంలో ఉన్నదిసింధునదీ, దాని అయిదు ఉపనదులజలాల విషయం. అంతర్జాతీయ బ్యాంకు తన ప్రతిపాదనలో, తూర్పు వేపున ఉన్న రావీ బియాస్, సట్లజ్ ఉపనదులు భారతదేశం క్రిందకు పోవాలని, కాగా పశ్చిమానఉన్న జీలం, చీనాబ్ ఉపనదులు, సింధునదీ ఇవి పాకిస్థాన్‌కు పోవాలని అన్నది. అయితే పెద్ద నిర్మాణాలు జరిగితే తప్ప ఇట్లా చేయటం సాధ్యపడదు అటువంటి నిర్మాణాలకు అయ్యేఖర్చులను ఎవరికి ఎంత చేయాలనే విషయాన్ని ఇప్పుడు బ్యాంకు చర్చిస్తున్నది-

ఈ నదులల్లో కొన్ని ఇండియా భూభాగంలోపుట్టి ఆపైన పాకిస్థాన్ భూభాగం ద్వారా ప్రవహిస్తున్నవి అట్లానే మరి కొన్ని నదులు ఎక్కువ భాగం పాకిస్థాన్‌లోఉండి చివరను ఇండియాలోకి ప్రవహిస్తున్నవి- ఈ జలాల వినియోగంపై వివాదం రావటమనే దానిని అర్థం చేసుకోవచ్చు. ఈవివాదం ఇండియా పాకిస్థాన్ సంబంధాలను క్లిష్టంచేసినది

ఏమయినప్పటికీ ఈ సమస్య ప్రాముఖ్యము ఆ దేశాల ప్రతిష్ఠలకో సరిహద్దులకో వాద ప్రతివాదాలకో సంబంధించినట్టిది కాదు ఈ నదీ జలాల సమస్య లక్షలాది ప్రజల జీవితాలకు, వారి సంక్షేమానికి సంబంధించినది- ఈ నదీ జలాలతో భారత ఉపఖండంలో వాయువ్య పాంతంలో భూములను - ఎడారులనుండి సస్యశ్యామలాలుగా మార్చవచ్చును-

ఈ సమస్యకు ఒక పరిష్కారం కుదిరినట్టయితే ఇండియా పాకిస్థాన్ దేశాలమధ్య సంఘర్షణను బాలవరకు తొలగించటానికి అది ఉపయోగపడుతుంది- అంతకంటే ముఖ్యమైంది ఈ జలాల అవసరం ఉన్నవారికి అవిఉపయోగపడేలాగా న్యాయమైన-శాశ్వతమైంది కూడానని మా నమ్మకం పరిష్కారాన్ని కుదర్చడం

పరారీలోఉన్న దొంగలకై గాలింపు

బొంబాయి పోలీసుల నిర్విరామ ప్రయత్నాలు

బొంబాయి, జూన్ 20

ఏరీమిల్లు బాంకాలనీమీద దాడిచేసి 14 న్నర లక్షల చేతికిచ్చుకు పారిపోయి యిప్పటికీ పరారీలోఉన్న ముగ్గురు దొంగలకోసం బొంబాయి పోలీసులు ఇంకా రాత్రం బగళ్లు అహర్నిశలు తీస్తున్నారు

పారిపోయిన వారిలో ఒకడు అప్పుడే బొంబాయి నగరం విడిచి వెళ్ళిపోయాడట అతడే డ్రయివరును పొడిచి చంపినవాడు ఈతనిని పట్టుకోడానికి బొంబాయి పోలీసు అధికారులు ఢిల్లీ, కలకత్తా మున్నగు ప్రధాన పట్టణాలకు ఇతర ప్రదేశాలకు బయలుదేరారు

రేపు సాయంత్రం లోగా పరారీలోఉన్న ముగ్గురినీ కూడా అరెస్టు చేయగలమని ఒక ఉన్నత పోలీసు అధికారి నేడు తెలిపారు.



గడచిన సోమవారం రాత్రి (17-6-57) హైద్రాబాదు జిల్లా అత్తాపురం సివారులోఉన్న గుడ్డిసూడ గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి శ్రీ దానుల శాయిరెడ్డిగారి 13 గేదెలు కాలిపోయినవి. మూడు గేదెలకు గాయాలు తగిలినవి ఆరువేలు నష్టం అంచనాచేయబడింది ప్రమాదంలో జరిగిన పశునష్టం దృశ్యం ఇందు కానగలదు.

దేశంలో కుటీర పరిశ్రమలు

1956-57లో సాధించిన అభ్యుదయం

న్యూఢిల్లీ, జూన్ 20

ఖద్దరు గ్రామ పరిశ్రమలు చేతితయారీ వస్తుపరిశ్రమ, పట్టు పరిశ్రమల అభివృద్ధి పథకం 1956-57 లో క్రమబద్ధమైన విజయాన్ని సాధించింది

ఖద్దరు పరిశ్రమకు, అంబర్ చరఖాతో కలుపుకొని ఈ సంవత్సరం 6 కోట్ల 35 లక్షల రూపాయలు గ్రాంటుల రూపంలోను, 4 కోట్ల 82 లక్షలరూపాయలు ఋణ రూపంలోను మంజూరు చేయబడ్డాయి.

1955-56 వ సంవత్సరంతో అంతమయిన నాలుగు సంవత్సరాల లోనూ ఖద్దరు పరిశ్రమాభివృద్ధికి భారత ప్రభుత్వం 12 కోట్ల 86 లక్షల రూపాయలు మంజూరు చేయగా 12 కోట్ల 32 లక్షల రూపాయలుమాత్రం వ్యయపరచ బడ్డాయి.

1956-57లో 5 కోట్ల 40 లక్షల గజాల ఖద్దరు తయారుచేయబడింది. దాని విలువ 4 కోట్ల 93లక్షలరూపాయలు ఖద్దరు వస్త్రాల అమ్మకం 5 కోట్ల 95 లక్షల రూపాయలు. స్వంతానికి ఖద్దరును ఉత్పత్తి చేసుకొనే వారి సంఖ్య 5,87,000 మందికి పెరిగింది. స్వంత వాడకానికి 1 కోటి 26 లక్షల రూపాయల విలువగల ఖద్దరు ఉత్పత్తి చేయబడింది.

ఖద్దరు పరిశ్రమలోని పనివారి సంఖ్య 13 లక్షల 63 వేలకు పెరిగింది ఈ సంఖ్య 1955-56వ సంవత్సరంలోని సంఖ్య కంటె 4 లక్షల 29 వేలు ఎక్కువ. ఇదిగాక యీసంవత్సరం ప్రారంభించిన బడిన అంబర్ చరఖా కార్యక్రమం క్రింద మరో 5వేల మందికి ఉపాధి దొరకింది- గ్రామసూని పరిశ్రమ, నల్బుల పరిశ్రమ, దంపుడు బియ్యం పరిశ్రమ, తాటిబెల్లం పరిశ్రమ, తోళ్ళ పరిశ్రమ, తేనె పరిశ్రమ, కుండల పరిశ్రమలకు 4 కోట్ల రూపాయలు మంజూరు చేయబడ్డాయి.

ఈ సంవత్సరంలో 45 నమూనా సూని ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. అగ్గిపెట్టెల తయారీకి 166 'డి' తరగతి ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి. చేతి కాగితం పరిశ్రమకు 26 క్రొత్త ఉత్పత్తి కేంద్రములు, శిక్షణ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. [illegible] వస్తువుల పరిశ్రమ అభివృద్ధి చేయడానికి 34.4 లక్షల రూపాయలు గ్రాంటుల రూపంలోను, 16.6 లక్షల రూపాయలు ఋణాల రూపంలోను రాష్ట్ర ప్రభుత్వాలకు మంజూరు చేయబడ్డాయి అఖిల భారత చేతి తయారీ వస్తువుల సంస్థ 18 నమూనా కేంద్రాలను నెలకొల్పింది. భారతీయ చేతి తయారీ వస్తు ప్రదర్శనాలు ప్రాగ్, జాగ్రెబ్, లండన్, పారిస్, ఆక్రా, నైరోబీ, సిటిల్‌లో నెలకొల్పబడ్డాయి. రష్యా, చెకోస్లోవాకియాలనుండి చేతి తయారీ వస్తువులకు ఆర్డర్లు వచ్చాయి.

పట్టు పరిశ్రమాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సిబ్బందీ ఎక్కువ చేయబడింది. ఈ సంవత్సరము 39 లక్షల 21 వేల రూపాయలు రాష్ట్రప్రభుత్వాలకు యివ్వబడ్డాయి

"ఇన్‌ఫ్లూయెంజా"

ఈ అంటువ్యాధి నుండి రక్షింపబడుటకు భద్రతాచర్యగా "జిందాతిలస్మాత్" ను తడవ తడవకు వాసన చూడండి "టి" లేక పాన్‌బీడాలో దీని కొన్నిచుక్కలు వాడుడు. గొంతు మరియు వక్షముపై జిందాతిలస్మాత్ మర్దించండి.

ఈ ప్రపంచ వ్యాప్త వ్యాధినుండి రక్షింపబడుటకు ఇట్టి సమయమున ఒక జిందాతిలస్మాత్ ఉల్లప్పుడు మీవద్ద నుంచుకొనుట గొప్ప తనము గదా?

కావున నేడే

ఒక జిందాతిలస్మాత్ సీసాను

ఏ దుకాణము నుండి యైనను పొందుము నకిలీదా? నికరమైనదా? తెలిసికొని పరీక్షించుకొనండి నకిలీ మందు కొని అనారోగ్యము పాలు గాకండి.

రేడియో

హైద్రాబాద్

జూన్ 22, శనివారం

411 0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్(రి), కార్యక్రమ వివరణ 7-00 తె వా, 7-15 సింగరాజు సూర్యనారాయణ రాజు, 7-45 క-వా, 8 00 ఆం వా, 8 15 హిం-వా, 8-30 డి ఎస్-రాజ్ భజన్ గీత్, 8-45 సుగమ్ సంగీత్ (ఎ రి), 9 00 వార్తాసార సమాప్తి.

మ॥ 12 30 ఫిల్మ్‌గానే (రి) 12-50 మ-వా, 1 00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1 30 ఫిల్మ్‌గీతాలు (రి), 1-50 తె-వా, 2 00 వార్తాసార సమాప్తి

4-00 బాలానందం రారండోయ్ పాట, పుస్తకాల మహానభ రూపకం ఎక్కాల బుక్కులో పాట, అనగా అనగా కథ, చెప్పుకోండి చూద్దాం! మీ వకవకలు, 4 30 వార్తాసార సమాప్తి.

సా॥ 5 30 పి-హెచ్ రామరాజు, బృందం. భజన్, 5 45 కర్ణాటక సంగీత పాఠం, 6 00 స్థానిక వార్తాకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కె. శంకర శాస్త్రి 6 30 గ్రామసీమ చూడి జంతువులకు వచ్చే వ్యాధులు ప్రసంగము, భజనావళి పి-హెచ్- రామరాజు, బృందం, వార్తలు, అభిప్రాయములు, బజారు ధరలు, వాతావరణము, 7-00 తె-వా 7-15 గ్రామసీమ సూరు పైసాలతో పాట, భజనావళి. పి-హెచ్- రామరాజు, బృందం' 7-30 ఆంధ్ర దేశములో చారిత్రిక పరిశోధన ప్రసంగము (విజయవాడనుండి రిలే), 7-45 ఎస్-కె- అజీజ్ ఘజల్, 8-00 హైదరాబాద్ చుట్టుపట్ల పిక్నిక్ గ్ ఫాతిమా ఆత్తారీ (ఆంగ్ల ప్రసంగం), 8-15 ప్రసంగం (హిందీ), 8 30 రేడియో న్యూస్‌రీల్, 8-40 వాద్య బృందం (రి), 8 45 సైన్సు రివ్యూ ఆంగ్లంలో డా॥ నయ్యద్ హుస్సేన్ వ్రసంగం, 9-00ఆం-వా, 9-15 శ-వా 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11 00 వార్తాసార సమాప్తి.

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 3 30 శుభోదయం నరసింహనాథ సోదరీ నాగగాంధారి (రూపకం) 6 35 వార్తాసార విశేషాలు, 6 40 భక్తిరంజని (ఎ రి), 7-00 తె వా, 7- 15 బొమ్మరిల్లు రారండీ రారండీ తపాలనంచి కృష్ణావతారం నాటిక తాతయ్యతో ప్రయాణం కలసి పాడు దామా చిలుకపలుకులు సెలవు 8 00 ఆం. వా, 8- 15 హిం వా, 8 30 వార్తాసార సమాప్తి-

మ॥ 1- 00 వనితావాణి వినవే వల్లవ మృదు కీర్తన అల్లుడొచ్చాడు నాటిక రచన వై. కామేశ్వరరావు వాదస్వరం పంచవర్ష ప్రణాళిక. సంఘ సంక్షేమము ప్రసంగము కె సత్యవతి ఇది విన్నారా? మంగళం 1- 30 వాద్యసంగీతం (రి) రవిశంకర్ సితార్ 1- 40 హిం వా, 1 50 తె- వా, 2- 00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 నూకల సత్యనారాయణ 6 00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6 05 ప్రాంతీయ వార్తలు, 6- 15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? కావ్యవరనము మనుచరిత్రమునుండి కొలమానములు ప్రసంగము ఎ ఎస్- అవధాని కీర్తన మన ఆరోగ్యము కలరా డాక్టర్ ప్రసంగము అడిగి తెలుసుకోండి ప్రకటనలు, ధరలు, వాతావరణము 7- 00 తె. వా, 7 15 గ్రామస్థుల కార్యక్రమము గ్రామకోణల రూపకము రచన వింజమూరి శివరామరావు 7- 30 ఆంధ్రదేశములో చారిత్రిక పరిశోధన ప్రసంగము రాళ్ళబండి సుబ్బారావు 7- 45 ఫిల్మ్‌గీతాలు (రి), 8 00 నూకల సత్యనారాయణ 8- 30 రేడియో న్యూస్‌రీల్ 8- 40 గీతమంజరి (రి), 9 00 ఆం. వా, 9- 15 రాగప్రస్తారము: వేణువు ఎ బి ఆర్ వాద్య బృందము సహ రాగం కాఫి 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11- 00 ప్రసార సమాప్తి.

శ్రీ పి సి. దేశాయ్

బొంబాయి, జూన్ 20

పాకిస్థాన్‌లోని భారత కాన్సులేట్ జనరల్ శ్రీ పి- సి- దేశాయి యీరోజు విమానంలో కరాచీనుండి యిక్కడికి వచ్చారు.

గ్రామవార్తలు

బస్సు ప్రయాణీకుల కడగండ్లు

నవాబుపేట, జూన్ 20

నవాబుపేట గ్రామ పంచాయతీ కమిటీ కార్యదర్శి శ్రీ ఎం సిద్దయ్య ఇలా వ్రాస్తున్నారు

నవాబుపేటయను గ్రామము జనగాము - సూర్యాపేట రోడ్డు మీద ఉన్నది ఇచ్చట ప్రతి శుక్రవారము పెద్ద సంత జరుగుటయేగాక పల్లె ప్రజానీకం చుట్టుపట్ల దాదాపు 15 గ్రామ ప్రాంతాల వారికి యిదే బస్సులపుడ్డి జననమ్మర్దము హెచ్చుగా నుండునకూడా. బస్సులలోనీళ్లు నిండ్లంతవరకు ఎక్కించుకొని మిగతా వారందరిని వదలివెళ్ళు బస్సులు చాలా యుండును. అందువల్ల జనగామునుండి తమ నివాసములకు చేరవలసినవారు జనగామలో యుండిపోవలసి వచ్చుచుయి ఇటనుండి వెళ్ళువారు తమ గమ్యస్థానం చేరుకోక ఇబ్బందులు పడుచూలేక మధ్య ఈ స్టేజి గ్రామంలో ఆహార వసతి యాయులేక ఈతి బాధలకు గురియయుటయు జరుగుతున్నది ఈ విషయంలో ఆర్- టి- డి- ఉన్నతాధికారులకుముఖ్యమంత్రికి అర్జీలు అందజేసి యుంటిమి

కావున ఈ విషయంలో వెంటనే సంబంధాధికారులు తగుచర్య గైకొని లాలిగాంధ్రి హాల్టు గా జనగాంలో యుండి ఉ॥ 9 30 లకు బయలుదేరి నార్కట్టుపల్లి వెళ్ళు బస్సు ప్రతి దినము జనగామకు 6 మైళ్లలోయున్న ఈ నవాబుపేట వరకు ప్రత్యేకంగా ఒక తూరివచ్చి పోవునట్లు ఏర్పాటు జరిపిన బాగుండునని సూచిస్తున్నాము.

పద్మశాలి మహాసభ

జగిత్యాల, జూన్ 20

శ్రీ బొలె రామయ్యగారి భవనమున 16వ తేదీ సాయంత్రం స్థానిక పద్మశాలి యువజన సేవా సంఘం ద్వితీయ మహానభ శ్రీ కస్తూరి రాజనర్సిములుగారి అధ్యక్షతన జరిగినది. మహానభను శ్రీ కె. నాగభూషణం గారు ప్రారంభించినారు.

ప్రత్యేక ఆహ్వానంపై శ్రీ డి. హన్మంతరావు (ఎం-ఎల్-ఏ), శ్రీ వి. మోహన్‌రెడ్డి (ఎం-ఎల్-ఏ), శ్రీయుం. శ్రీరంగరావు (ఎం-పి) గార్లు కూడా హాజరైనారు. ఉదయం ఇండావదనము పైకిళ్ళ పోటీలు జరిగినవి.

సాయంత్రం మహానభలో సంఘ కార్యదర్శి శ్రీ మ్యాన గంగారాం నివేదిక సమర్పించారు శ్రీ వనమాల లక్ష్మణ్ ప్రతిపాదించిన చిత్తు నియమావళి రెండు సవరణలతో ఆమోదించబడినది

ఈ దిగువవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

కస్తూరి రాజనర్సిములు (అధ్యక్షులు), బూన లక్ష్మీనారాయణ (ఉపాధ్యక్షులు), మ్యాన గంగారాం (కార్యదర్శి) వనమాల పుల్లయ్య (సహాయ కార్యదర్శి), వనమాల లక్ష్మణ్ (కోశాధికారి)

సలహా సభ్యులుగా వనమాల లక్ష్మయ్య మానపురి గంగారాం, కొల్లాల లక్ష్మీరాజం, అలిశెట్టి నర్సయ్య, మ్యానవీరయ్య అనుపుల్ల సుందర్శనం ఎన్నుకోబడినారు కీ॥ శే॥ సంఘ సభ్యుడు భూన గంగారాం ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగార్ల మృతిపట్ల సంతాప సూచకంగా రెండు నిమిషములు మౌన ప్రార్థనలు చేయబడినవి

కోస్గిలో అపరిశుభ్రత

కోస్గి, జూన్ 20

కోస్గి పట్టణపు సందుగొందుల్లో అపరిశుభ్రతకు అంతులేదు- దోమలు విపరీతముగా వృద్ధి జెందుచు, గింగురుమని మోతలు పెట్టుతున్నాయి రహదారులు కూడ సరిగా లేవు పట్టణములో పురపాలక సంఘోద్యోగులు నగర పారిశుద్ధ్యం పట్ల శ్రద్ధవహించడంలేదు. అక్కడక్కడ పెంటదిబ్బలు క్రీడా పర్వతములవలె కాన్పించుచున్నవి (పి. వి)

రామగుండం ధర్మల్ స్టేషన్

కొత్తగూడెం, జూన్ 20

తెలంగాణ ప్రాంతంలో అనేక పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిని సమకూర్చుటకు రామగుండం వద్దగల 37500 కిలోవాట్ల ప్రభుత్వ థర్మల్ స్టేషన్ యిప్పుడు సిద్ధంగా ఉంది విద్యుచ్ఛక్తిని 66 కె వి లైన్‌లలో పంపించడానికి 4 స్తంభాల గోపురాలు వెల్లంపల్లికి 4 మైళ్ళదూరంలో యేర్పాటుతున్నాయి కెమికల్ ఫ్యాక్టరీ ప్రాంతంలోని నల్ స్టేషన్ నుండి యిప్పటి పవర్ హౌస్ వరకు 11 కె వి. లైన్‌కూడా ప్రభుత్వం బిగిస్తుంది

వెల్లంపల్లి బొగ్గగనుల లోనే మే 3 నెల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అవసరమవుతుంది

కేరళలో పంచాయితీల ఉద్యోగులు

పిల్లలకు విద్యాసౌకర్యాల కల్పనపై ప్రభుత్వ నిశ్చయం

తిరువనంతపురం, జూన్ 20

ఖర్చును స్వయంగా భరించ గలిగిన ఆర్థిక పరిస్థితి ఉన్నట్లయితే తమ ఉద్యోగస్థుల పిల్లలకు విద్యాసౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రంలోని పంచాయితీలకు అధికారాలిస్తూ కేరళప్రభుత్వం నిశ్చయించింది

ప్రభుత్వోద్యోగులపిల్లలకు కల్పించబడే విద్యాసౌకర్యాలు తమ ఉద్యోగుల పిల్లలకు కూడా అందజేయాలని పంచాయితీలు కోరిన మీదట కేరళప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది

పంచాయితీలలోని ఉద్యోగులపిల్లలకు కల్పించబడే విద్యాసౌకర్యాల విషయంలో ప్రభుత్వం యేమాత్రం ఖర్చు భరించదనీ, రు 1.5 కన్న జీతం ఎక్కువ వచ్చేవారిపిల్లలకు ఈ సౌకర్యాలు వర్తించవనీ కూడా ఒక ప్రకటనలో ప్రభుత్వం స్పష్టంచేసింది

కృష్ణమీనన్ లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 20

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి-కె కృష్ణమీనన్ రేపు బొంబాయి మీదుగా లండన్ బయలుదేరుతున్నారు శ్రీ మీనన్ బొంబాయిలో ఒక రోజు ఆగి శనివారం సాయంత్రము ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానంలో లండన్ వెళ్ళుతారు.

హైద్రాబాదులో మొదటి పాలిటెక్నిక్ సంస్థ

అబ్దుల్ ఖయ్యూంఖాన్ ప్రిన్సిపాల్‌గా ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 20

హైద్రాబాద్‌లో ఏర్పాటు కాబడుతున్న మొదటి పాలిటెక్నిక్ కాలేజ్ వద్దగల ఖుర్షీద్‌జా బారాదరీలో ఏర్పాటు చేయబడగలదు. ఈ పాలిటెక్నిక్ ప్రజాధనంతో ఏర్పాటవుతున్నది.

ఈ పాలిటెక్నిక్‌కు మొదటి ప్రిన్సిపాల్‌గా ఆంధ్రప్రదేశ్ రిటైర్డు చీఫ్ ఇంజనీర్ అబ్దుల్ ఖయ్యూం ఖాన్ నియమింపబడ్డారు.

జర్నలిస్టు ఇంట చోరీ

హైద్రాబాద్, జూన్ 20

ఆగాపురాలోని స్పెషల్ పి-బి బి బ్లాకుల్లో ఒక దాని యందు గత రాత్రి దొంగతనం జరిగింది. ఆ బ్లాకులో హిందూ కరెస్పాండెంటు శ్రీ పి. వామనరావు ఉంటున్నారు ఒక రేడియోసెట్టు, కొన్ని ఇత్తడి పాత్రలు దొంగిలింపబడ్డాయి పోలీసు దర్యాప్తు చేస్తున్నారు

కొత్తగా 200 బేసిక్ స్కూళ్లు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్కీము

కర్నూలు, జూన్ 20

1957 58 సంవత్సరంలో 600 ప్రాథమిక పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా మార్చడానికి కొత్తగా 200 బేసిక్ పాఠశాలలను స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు- 761 00లను మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

ద్వితీయ ప్రణాళికలో భాగంగా యీ పథకం చేపట్టబడింది ఈ ఖర్చులో దాదాపు 60 శాతం కేంద్రం నుండి లభించగలదు

ప్రస్తుత అమ్మకం పన్ను చట్టం

హోటల్ వ్యాపారానికి దెబ్బఅని అభిప్రాయం

హైదరాబాదు, జూన్ 20

హైదరాబాదు హోటల్ యజమానులు, కస్టమర్స్ అసోసియేషన్ వారు నిన్న సమావేశమై ప్రస్తుత అమ్మకం పన్నుచట్టం హోటల్ వ్యాపారాన్ని దెబ్బతీయగలదని అభిప్రాయం వెల్లడించారు.

తమ దృక్పథమును ఆర్థికమంత్రికి తెలియజేసేందుకు వీరి ప్రతినిధి వర్గమొకటి త్వరలో ఆర్థికమంత్రిని కలుస్తుంది

వాడపల్లి వ్యాపారులు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏంట్

టెలిఫోన్ నం. 4941

(కర్దాన్ రోడ్లు)

హుయి దాబాద్, 20 6-56

120 శేర్ల పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	52 0 0	56 8 0
నెంబర్లు కొ॥	56 8 0	5 0 0
సాంబర్లు కొ॥	67 0 0	0 0 0
నూకలు	42 0-0	4 0 0
వరంగల్ సాం॥కొ॥		71 0 0
కందులు పెద్దవి	41 8 0	47 4 0
కందులు చిన్నవి	42 0 0	43 8 0
మినుములు		
సెనగలు	42 0-0	42 0 0
బెల్లం	6 0-0	43 0 0
తెల్లజొన్నలు	43 0 0	43 0-0
పచ్చజొన్నలు	41 0 0	42 8 0
మిరపకాయలు	10 0-0	10 0 0
పసుపు	16 0 0	9 0-0
పెసర్లు		8 0 0
ఉల్లిగడ్డ కొత్తది	17 0-0	22 0-0
చింతపండు కొత్తది	33 0 0	40 0 0
తెల్లనువ్వులు	100 0-0	1 0 0 0
బోధన్ శక్కర (సం॥ 13)		10 0 0
పెద్దకందిపప్పు		6 0 0
చిన్నకందిపప్పు	57-0-0	60 0-0
శనగపప్పు		5 8-0
పెసరపప్పు	64 0 0	67 0 0
మినుపప్పు	90-0 0	93 0 0
లంకపిండి	50 0-0	52 0 0
ఆముదాలు		

12 శేర్ల మణుము

అల్లం	14 0	1 12 0
రెయిల్లిగడ్డ	4 8 0	6 8 0
వెల్లుల్లి నూనె	16 14 0	17 0 0
ఆలుగడ్డ		4 0 0

40 శేర్ల మణుము

నెయ్యి	120-0 0	135 0 0

ఈ ప్రకారం యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన వరుకు వంపవచ్చును; తెప్పించుకోవచ్చును

పండి బంగారుధరలు

వనుద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్.

టెలిఫోన్ నం. 4890

హైద్రాబాదు, జూన్ 20

బంగారం	105-0 0
అశోకచీపురు	105-8-0
వరహ	71 0 0
కాండి 100 తు. కి.	181 0-0
చిల్లర	1-14-0

"నేనేమీ చెప్పే స్థితిలో లేను"

కాలువనీటి తగాదావిషయంలో ఇల్లిఫ్ అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 20

కాలువనీటి తగాదా విషయమై ఇండియా- పాకిస్థాన్ల మధ్య సామరస్యం కుదర్చడానికి మధ్యవర్తిత్వంగా నడుస్తున్న సమాలోచనల్లో పాల్గొన్న ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడు ఇల్లిఫ్ లాహోర్‌లో జరిగిన చర్చలనుగూర్చి అడుగగా తానేమీ చెప్పే స్థితిలో లేనన్నాడు ఆతడు మూడోసారిగా ఢిల్లీకి వచ్చాడు.

తిరిగి పాకిస్థానుకు వెళ్ళేలోగా ఆతడు ఢిల్లీలో మూడు దినాలు వుంటాడు

రేపు ఇల్లిఫ్-పాటిల్ చర్చలు ఏర్పాటయ్యాయి.

విశాఖపట్నంలో ఫ్లూ

54 మందికి సోకిందట

విశాఖపట్నం, జూన్ 20

విశాఖపట్నంలో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి యిప్పటికి 54 మందికి సోకినట్లు నగర మున్సిపాలిటీ అధ్యక్షుడు తెలియబరుస్తున్నారు

వ్యాధి నగరంలో రోజురోజుకూ అలుకాపులకు వ్యాప్తిగాంచుతున్నదట వ్యాధి వ్యాప్తి నిరోధానికై మున్సిపాల్టీ తగు చర్యలు గైకొంటున్నది

రష్యా జనాభాలో 40 మిలియన్‌ల అభివృద్ధి

మాస్కో జూన్ 20

1956 లో సోవియట్ జనాభా 40 మిలియన్‌లు పెరిగింది.

ప్రస్తుతపు సోవియటు రష్యా జనాభా సంఖ్య 200000000 అని అధికార పూర్వకంగా గణరాశి వెల్లడించబడింది

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్, సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు వారు ఈ క్రింద ఉదాహరింపబడిన పనికొరకు అంగీకరింపబడిన కంట్రాక్టర్ల నుండి 1957 సం॥ జులై 3 వ తేదీ 13-0 గంటల వరకు సీల్డు టెండర్లు అంగీకరించెదరు

వివరములు	అంచనా వేయబడిన మొత్తము రు	ఎర్నెస్టు పైకము రు
విశాఖపట్నం వద్ద, మెడికల్ డిపార్టుమెంటు కొరకు ఒక కొత్త దవాఖానా మరియు స్టాఫ్ క్వార్టర్లను నిర్మించుట	1,18 000/-	5,900/-

టెండరుఫారములు పై వారి కార్యాలయము నుండి 1957 సం॥ జులై 2 తేదీ సా॥ 3-0 గంటల వరకు రు 2/- లు నగదు చెల్లించిన పొందగలరు ఈ పైకము వాపసు యివ్వబడదు,

టెండర్లు 1957 సం॥ జులై 3 తేదీ సా॥ 3-0 గంటలకు తెరువబడును

రు. 2000/- బహుమతి

లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పరిశోధన సమయాల పొందలేనివారు మా కిడ్నీమిరాకిల్ ఉపయోగించిన తక్షణ పొందగలరు. మీరు కోరుకుంటున్నట్టి ధృవకారణలు మీ కళ్ళముందే ఉండును. మరియు వ్యాధి కారణము, దిక్కులు, విధానము మున్నగు ఇతర అభివృద్ధి కార్యక్రమములు మీకు తెలియచేయును.

మనుము రు. 1/15/- అటంకాలు వలన పని చేయకపోతేనన్ను ప్రత్యేక మనుము రు. 3/15/-.

మీ చిరునామా ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

MAHAMUNI JOTISH ASHRAM
(G P O) Faridabad (P B.)

16 వ మహత్తర వారము

గురుదత్ వారి ప్యాస

తారలు. గురుదత్, మాలాసిన్హా, జానివాకర్, రహమాన్, మరియు వహీదారెహమాన్

దర్శకత్వం గురుదత్ సంగీతం ఎస్ డి బర్మన్

జమ్ ఖుద్ అజంతా

హైద్రాబాదు, సికింద్రాబాదు

మరియు లక్ష్మీ నాండేడ్

నేడు 2 ఆటలు రాత్రి 7-0, 10-0 గంటలు

Trupix రూపమ్ పిక్చర్స్ విడుదల

14 12 వ మహత్తర వారము.

ప్రేక్షకులచే అద్భుతముగా పొగడబడుచున్న ఉత్తమ కథానిక.

అంజలి పిక్చర్స్

సువర్ణ సుందరి

(తెలుగు)

-తారాగణం:-

అంజలి,
నాగేశ్వరరావు,
రాజసులోచన,
రేలంగి,
గిరిజ,
సూర్యకళ,
గుమ్మడి.

దర్శకత్వం:-
వేదాంతం రాఘవయ్య.

కమల్ రాజేశ్వర్

హైద్రాబాదు. సికింద్రాబాదు

మరియు రాజరాజేశ్వరి- వరంగల్.

ప్రభాత్- నిజామాబాదు. హనుమాన్ రాయ్‌పూరు,

ప్రభాత్- ఖమ్మం

ఫ్రమియా రిలీజ్

Trupix

Kirloskar

కిర్‌లోస్కర్ విద్యుత్ పంపింగు సెట్లు



కిర్‌లోస్కర్ పంపులు దేశ మందంతటా వ్యవసాయకులు మరి కర్మకార్యాలములు వీటితో అధిక ప్రాముఖ్యతను చెందినవి. కారణము, అవి చాలా దృఢముగా అధిక కాలము ఉపయోగమునకు వచ్చును.

కిర్‌లోస్కర్ బ్రదర్స్ లి., కిర్‌లోస్కర్‌వాడి, దక్షిణ సతారా జిల్లా

GUJARAT

ఐక్-కిషి చర్చలు

పదేశాల స్నేహసంబంధాల

దృఢతరై సంసిద్ధత

వాషింగ్టన్, జూన్ 20

జపాన్-అమెరికా సంబంధాలు ... కా సాక్రెటరీ విలియంగిరార్డ్ ... వల్ల చెడిపోకుండా ఉండేట్లు అమె ... పాటుపడగలదని నిన్న వైట్ ... లో తనతో సంప్రదించినజపాన్ ... ని కిషికి అమెరికా అధ్యక్షుడు ... హోవర్ హామీ ఇచ్చినట్లు తెలు ...

... లు ... నాల ఖర్చునపై అమె ... వ ... కిషి నిన్న ఐసెన్‌హోవ ... గంటసేపు చర్చించాడు స్టేటు ... టరీ జాన్‌ఫాస్టర్ డల్లెస్, స్టేట్ ... అసిస్టెంటు సెక్రటరీ హాల్టర్ ... ఆర్థర్సన్, జపాన్ అమెరికా రాయ ... రి డగ్లస్ మెకార్థర్‌లు నిన్నటి ... చలకు హాజరయ్యారు అధికార ... పకంగా ఐక్-కిషి చర్చలపైప్రక ... ఏమి వెలువడలేదు

అమెరికా ప్రభుత్వ కమిటీయే ... గిరార్డ్ జపాన్ న్యాయస్థా ... విచారించబడాలని నిర్ధారిం ... జపాన్‌తోటి సంబంధాలదృష్ట్యా ... యాన్ని ఏమి మార్చుకోదలుచు ... లేదని ఐక్ స్పష్టంచేశాడట ... న్న ఉభయ నాయకులూ చర్చల ... లరం కలిసినిందు గుడిచారు దగ్గర ఉన్న మేరీల్యాండులో చాలాసేపు గోల్ఫ్ ఆటఆడారు కూడ కిషికి గోల్ఫ్‌ఆట అంటే చాలాప్రీతి కనుక ఐసెన్‌హోవర్ ఆయనకు చక్కని ఎర్రటి చర్మపెటికలో గోల్ఫ్ క్లబ్‌లను బహూకరించాడు

జపానుతో స్నేహ సంబంధాల కోసం అమెరికా కొన్ని ఆర్థిక సైనిక రియాయతీలను వగైరాదించడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు కొన్ని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది నేడు యీవిషయాలమీద కిషి-డల్లెస్ చర్చలు సాగుతున్నాయి

ఎల్లా ప్రగడ సుబ్బారాయ స్మారక వైద్యకళాశాల

విశాఖపట్నం, జూన్ 20

కర్నూలులో ఏర్పాటుచేయబడే వైద్యకళాశాలకు ప్రఖ్యాత ఆంధ్ర వైద్య నిపుణుడు కీ॥ శే॥ ఎల్లాప్రగడ సుబ్బారావు పేరుతో ఎల్లా ప్రగడ సుబ్బారాయ స్మారక వైద్యకళాశాల అని పిలువాలని ముఖ్యమంత్రికి ఆంధ్ర ప్రదేశ్ సెంట్రల్ గవర్నమెంటు ఎంప్లాయీస్ యూనియన్ల ఫెడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీబుద్ధవరపు రంగారావు సూచించారు



ఒక బ్రిటిష్ సంస్థవారు క్వాటర్ అధిపతి షేక్‌అలీ బిన్ అబ్దుల్లా అకతానీకోసం తయారు కావించిన రెండు కొత్త పోలీసు లాంచీల్లో ఇదొకటి. థేమ్స్‌నదిమీద దీన్ని ట్రయల్ చూస్తున్నారు ఇందులో 18 మంది ప్రయాణం చేయవచ్చు ఈ పోలీసులాంచి పొడవు 88 అడుగులు.



రాయల్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన సూపర్‌సోనిక్ ట్విన్ జెట్ ఫైటర్ విమానం. ఇటీవలనే ఇది మొదటిసారి ప్రయాణం చేసింది

రాజధానిలో ప్లేగు వ్యాధి తగ్గుముఖం

న్యూఢిల్లీ, జూన్ 20

రాజధానిలో ఇన్‌ప్లూయెంజా వ్యాధి నేటినుండి తగ్గుముఖం పట్టింది. నేడు కొత్తగా 2410 మందికి వ్యాధి సోకింది. అయితే నిన్నటి 2468సంఖ్యతో పోల్చితే అది తక్కువే.

మొత్తం వ్యాధిసోకినవారు 64,182 మంది అయితే గణనకురాని వారు 15 వేల వరకూ ఉండవచ్చు మొత్తం 8 మంది ఈ వ్యాధికి మరణించారు.

నగరంలోని సినిమాలు, పాఠశాలలు ఇంకనూ మూసివేయబడిఉన్నవి

పంజాబులో సేద్యపునీటి సౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 20

పంజాబు రాష్ట్రంలో సుమారు 6 లక్షల 24 వేల ఎకరాల భూవిస్తీర్ణానికి సేద్యపు నీటి సౌకర్యాలు కల్పించగల అయిదు బహుళార్థ సాధక ప్రాజెక్టులు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడ్డాయి. వీటిలో కొన్ని ప్రాజెక్టులు తృతీయ ప్రణాళికా కాలంలో పూర్తి అవుతాయి ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి మొత్తం 7 కోట్ల 87 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయడమైంది. వీటిక్రింద ద్వితీయ ప్రణాళికాకాలంలో 4కోట్ల 4లక్షల రూపాయలు వెచ్చిస్తారు. ఈ ప్రాజెక్టుల పరిశీలన నిమిత్తం 14 లక్షల రూపాయలు కేటాయించారు.

రైళ్ల రద్దీ తగ్గించేందుకు నదీ మార్గాల అభివృద్ధి

దేశంలో తూర్పు పశ్చిమ కోస్తాలను కలిపే అవకాశాలపై కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం డైరెక్టరు విపులీకరణ

న్యూఢిల్లీ, జూన్ 20

"మనదేశం జలమార్గాలలో రహదారిసౌకర్యాలుఅభివృద్ధిచెయ్యడానికి ఎంతైనా అవకాశంవుంది సేకరించిన సమాచారాన్నిబట్టి, దేశ వైజ్ఞానిక పటాల పరిశీలనలబట్టి చూస్తే నదుల ద్వారా తూర్పు పశ్చిమ తీరాలను కలపవచ్చునని తెలుస్తుంది గంగకాల్వలను నర్మదతో కలుపుతూ, నర్మద, సోన్, చంబాల్ కాక నదుల మీదా, నర్మదనీ, గోదావరి కాల్వలనూ కలుపుతూ పెన్ గంగా గోదావరి నదుల మీదా, బహుళ ప్రయోజనకర నిర్మాణాలద్వారా ఇది సాధ్యమవుతుంది ఈ విధంగానే గోదావరి కాల్వలను తాప నదితో కలపవచ్చు ఈ నదీ మార్గాలు పడవ ప్రయాణాలకు అనుగుణంగా మార్చడానికి అనేకమైన ఆటకట్టలు, వైర్లు, లాకులూ నిర్మించాలి పక్క కాల్వలుకూడాత్రవ్వాలి" అని కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం డైరెక్టరు శ్రీ ఎస్ ఆర్ వాసుదేవ ఒక ఇంటర్వ్యూలో వివరించారు

ప్రస్తుతం దేశంలో పడవ ప్రయాణాలకు అనుకూలంగా ఉన్న నదీ జల మార్గాల మొత్తంపొడవుఇంచుమించు 5,760 మైళ్లు ఉంటుందనీ, దీనిలో 3,000 మైళ్లదాకా నదులున్నాయనీ మిగతాని కాల్వలు, మలబారు కోస్తా నున్న కయ్యలనీ ఈనదులలో 1,522 మైళ్లు గంగ, బ్రహ్మపుత్రా కాలువల్లో మాత్రమే స్టీమర్లు నడపడానికి వీలుగా వుంటుందనీ ఆయన తెలియబరిచారు

పడవ స్టీమరు ప్రయాణాలకు అనువుగా ఉండి, ప్రస్తుతం బాగా ఉపయోగింపబడుతున్న నదులు గంగ, బ్రహ్మపుత్రమాత్రమేనని చెప్పవచ్చు గోదావరి, కృష్ణ, మధ్యభారతంలోనూ, పశ్చిమ ప్రాంతానవున్న నర్మద, తాపి వంటి ముఖ్యనదులలోకూడా గంగా నదిలాగే పడవ ప్రయాణ సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి మంచి అవకాశాలున్నాయి ఇప్పుడు ఈ నదులలో సౌకర్యాలు బాగా ఎక్కువ చెయ్యాలంటే వర్షాకాలంలో నదులలో సమృద్ధిగా నీరు పడినప్పుడు ఆ నీరు నిల్వచేసి వేసవికాలం కూడా నది నిండుగా ప్రవహించేట్టు చూడాలి అని శ్రీ వాసుదేవ అన్నారు.

తూర్పు పశ్చిమ తీరాలనుంచి వచ్చే ఉప్పునీటితో ప్రవహించే కోస్తా కాలువలు కొన్ని ఉన్నాయి పశ్చిమబెంగాలు లోని హిజ్లీ ఉప్పుటేరు, ఒరిస్సాలోని కోస్తా కాలువ, తూర్పు తీరాన్ని అనుకొనిఉండే ఆంధ్ర, మద్రాసులలో ప్రవహించే బకింగ్‌హాం, వేదారణ్యం కాలువలు, కేరళ, మైసూరులలోని కయ్యలు లాటివి, సరకులు భారీఎత్తున రవాణా చేయడానికి ఉపయోగపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు

ఒరిస్సా కోస్తా కాలువలలో 60 మైళ్ళభాగం మినహాయిస్తే ఈ కాలువలన్నీ ఆయా రాష్ట్రప్రభుత్వాల నిర్వహణ క్రిందే ఉన్నాయి ఇవికాకుండా సేద్యానికీ, ప్రయాణానికీకూడా సౌకర్యంగా ఉన్న ముఖ్యమయిన కాలువలు ఒరిస్సాలోని మహానది కాలువలు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి, కృష్ణా డెల్టా కాలువలు ఇవి ఆయారాష్ట్రాలలోని కోస్తా కాలువల్లో కలపబడి ఉన్నాయి

---

14 గురు వర్తకులు అరెస్టు

హైద్రాబాద్, జూన్ 20

హైకోర్టు ప్రాంతంలోని పౌరులు కొందరు కావించిన కంప్లైంట్లపైచార్మినార్ పోలీసులు కొన్నియింట్లు సోదాచేసి వ్యభిచార నిర్మూలనచట్టం ప్రకారం 14 గురు యువతులను అరెస్టు చేశారు

బ్రిటిష్ హెచ్-బాంబు ఘనత

లండన్, జూన్ 20

బ్రిటన్ తయారుచేసిన హైడ్రోజన్ బాంబు, సోవియటు యూనియన్ అమెరికాలుతయారుచేసిన హైడ్రోజన్ బాంబులకన్న చాలా శక్తిమంతమైనదని లండన్ వర్గాలలో తెలియవచ్చింది బ్రిటిష్ హెచ్-బాంబు నుండి వెల్వడే మృత్యుధూళి చాలా తక్కువ వినాశశక్తి ఎక్కువట

ఈ బాంబువల్ల విస్తీర్ణం ఎక్కువ నాశనంకాకుండా సైనిక కేంద్రాలను సూటిగా నాశనంచేయవచ్చునని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు బ్రిటిష్ హెచ్-బాంబు రష్యా, అమెరికాలు తయారు చేసిన బాంబులకన్నచిన్నదిగా ఉండి తేలికగా రవాణాకు వీలుగా నున్నట్లు తెలుపబడుతున్నది

ఘరానా రైలు దొంగలు

నిర్మల్, జూన్ 20

శ్రీ కె ఎం సోమయాజిగారిభాగా తెలియజేస్తున్నారు

"నేను 8వతేదీ శనివారము రాత్రి కాచిగూడ-మన్మాడు పాసింజరులో కాచిగూడలో రైలు ఎక్కి నిజామాబాదు వచ్చుచుండగా బ్రాహ్మణపల్లి స్టేషను దాటిన పిమ్మట బండివడిగా పోవుచున్న సమయముననే ఒక రైలు దొంగ తలుపు దగ్గర బల్ల క్రిందనున్నా సూటుకేసును తీసికొని బండిదూకి పారిపోయినాడు ఈ దొంగతనము చాల విచిత్రముగా జరిగినది నేను హైదరాబాదులో ఒక పెండ్లినిమిత్తమై వచ్చి తిరుగు ప్రయాణములో విలువైన కొన్ని సామానులు, పైకము పెట్టెలో పెట్టుకొని, బెడ్డింగు, సంచులతో కాచిగూడ స్టేషనులో ప్రయాసతో బోగీలోపడి, పెట్టెను కూర్చుండు బల్లక్రింద బెట్టుకొని సంచులుపైనపెట్టి, డోటుచేసికొని కూర్చుని తలుపుబంద్ చేసితిని కాని కొంత గుంపును తెచ్చి ద్వారముతీసి ఒకానొకడు ఆ గుంపును మా పెట్టెలో ఎక్కించి జనసమ్మర్దమెక్కువచేసి, తాను దిగిపోవునట్లు నటించి, ద్వారపు కడ్డీలను పట్టుకొని మెట్లపై నిలబడియే వచ్చినాడు మేడిచెల్ వద్ద కొంత జనసమ్మర్దము తగ్గినది పెట్టెను కాలికి తగులునట్లుగానే చూచుకొనుచు నిమిషముగా కూర్చుంటిని కాని బండి బ్రాహ్మణపల్లిస్టేషను విడిచి వేగంతో పోవు సమయమున ద్వారములో కూర్చున్న ఒక ప్రయాణికుడు 'బండిపోవుచుండగా పెట్టెతీసికొని దిగుచున్నావు పడిపోగలవు' అని హెచ్చరించినాడు 'పెట్టె' అను దానినిబట్టి నా పెట్టెను కాలితో తడుముకొంటిని కాని పెట్టె కాలికి తగులకపోవుటచే వెంటనే లేచిచూచితిని అక్కడపెట్టెలేదు వాడు నాపెట్టెయే తీసికొని దిగిపోయినాడు వెంటనే నాలుగుసార్లు గొలుసులాగగా బండి ఆగినది గార్డుతో మొరపెట్టుకొనగా జానేమియు చేయజాలనని చెప్పివైగా బండి వానినందులకు నాపై కోపించినాడు విలువైన వస్తువులు పోవుటచే అట్లుచేయవలసివచ్చినదని సమాధానం చెప్పితిని రైల్వే పోలీసు ఒకడున్నను చూచుచు ఊరకుండెనేగాని ఏమియు చేయలేదు పిమ్మట నేనక్కడ దిగి మూడు ఫర్లాంగులలోనున్న బ్రాహ్మణపల్లి స్టేషనుకుపోయి స్టేషన్ మాస్టరు గారితో చెప్పగా అక్కడ తంతి సౌకర్యముగాని పోలీసుగాని లేకుండుటచే జానేమి చేయుటకును అశక్తుడనని చెప్పినాడు ఆ రాత్రి అక్కడ ఉండి మరునాడు పొద్దున సికింద్రాబాదుకు పోయి రైల్వేపోలీసు స్టేషనులో రిపోర్టు చేసితిని ఈ విధముగా ఎంత జాగ్రత్తతోనున్నను రైలులోని గజదొంగలు ఘరానా మనుష్యులవలె నటించుచు ప్రజలకు చెప్పనలవి కాని కష్టములు కలుగజేయుచున్నారు రైల్వేఅధికారులున్ను, ప్రభుత్వమువారున్ను, ప్రజానాయకులున్ను కడుమెలకువతోనుండి యిట్టి విపత్తులు ప్రజలకు కలుగకుండ చూడవలసిన బాధ్యత వహింపగలందులకు కోరుచున్నాను

పెట్టెలో 2 కొత్త చీరెలు (1 రంగుది, 1 తెల్లది) 1 ధోవతులచాపు, 3 గజాల గులాబీ సిల్కులంగాగుడ్డ, జాకెట్టు బట్టలు, 1 ఉలెన్‌కోటు (కాఫీ కలరు) 1 మార్‌మల్ ధోతి, 1 బిస్కిటబెల్, సబ్బులు, స్నో, వ్యాన్‌లైక్ సీసాలు, ఇంకను 100 రూపాయిచిలుకు కరెన్సీనోట్లు ఉన్నవి ఈ సామానుగాక ముఖ్యముగా హైద్రాబాదు స్టేటుబ్యాంకు-సికింద్రాబాదు బ్రాంచి తాలూకు ఫిక్సెడు డిపాజిటు రశీదు ఒకటిన్ని, ఇండియన్ బ్యాంకు-సుల్తాను బజారు, సేవింగ్సుబ్యాంకు పుస్తకము ఒకటిన్నీ దానిలో పోయినవి కావున వీనిజాడ యెవరైనా తెలిపినచో వారికి కృతజ్ఞతాపూర్వకముగ బహూకృతి చేయగలవాడను"

నాకలు ఢీకొని అగ్ని ప్రమాదం

డ్రెస్టు(పశ్చిమ ఫ్రాన్సు), జూన్ 19

గత రాత్రి బ్రిటనీ తీరంలో ఢీకొని అంటుకొన్న 19000 టన్నుల అన్నీస్" మరియు 15000 టన్నుల స్టోనీ పాయింట్ యింకనూ మండుతూనే ఉన్నాయి అధమం 26గురు ఈ ప్రమాదంలో మరణించి ఉంటారని భావించబడుతున్నది

మాంగనీసు ముడి ఖనిజం ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 20

1957వ సంవత్సరం మొదటి పాదములో భారతదేశం 430 వేలటన్నుల మాంగనీసు ముడి ఖనిజాన్ని ఉత్పత్తి చేసింది 1956 వ సంవత్సరం ఆఖరి పాదములో ఉత్పత్తికంటే సమీక్షా కాలంలో యీ ఉత్పత్తి ఎక్కువ

1956జనవరిలో దేశంలో 10,34,000 టన్నుల ముడి ఖనిజం నిలవ ఉండగా, 1957 జనవరిలో దేశంలో నిలవ ఉన్న మాంగనీసు ఖనిజం 13,00,000 టన్నులు

సమీక్షా కాలంలో ఒరిస్సా రాష్ట్రంలో 108,000 టన్నులూ, బొంబాయిలో 88 వేలటన్నులూ, మధ్యప్రదేశ్‌లో 85 వేలటన్నులూ, ఆంధ్రప్రదేశ్‌లో 65 వేలటన్నులూ, మైసూరులో 65 వేలటన్నులూ చొప్పున యీ ఖనిజం ఉత్పత్తి అయింది

మాస్ కమ్యూనికేషన్స్ విభాగం రద్దు

త్వరలో ఇన్ఫర్మేషన్ సెంటర్ కూడా మూసివేస్తారట

హైద్రాబాద్, జూన్ 20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖలలోని "మాస్ కమ్యూనికేషన్" డివిజన్ రద్దుపరచబడింది "ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్" పేరుతో ఏర్పాటైన మరో విభాగము కూడా త్వరలోనే రద్దుకాగలదని తెలుస్తున్నది

మాస్ కమ్యూనికేషన్స్ విభాగం దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పాటైంది ప్రస్తుతం సమాచార శాఖ డైరెక్టరుగా ఉంటున్న శ్రీకపిల కాశీపతి ఆ విభాగానికి అధిపతిగా ఉంటుండేవారు తాత్కాలిక ప్రాతిపదికపై ఏర్పాటైన యీవిభాగం అసలు జులై ఆఖరుతో ముగియవలసి ఉంది కూడా

ఇప్పుడు మాస్ కమ్యూనికేషన్స్ విభాగం రద్దుకావడంవల్ల ఇద్దరు గెజిటెడు ఉద్యోగులు ఉద్యోగాలనుండి తొలగింపబడుతున్నారు మరో ఇద్దరు గెజిటెడు ఉద్యోగులు రివర్టుచేయబడగలరని తెలుస్తున్నది మొత్తంమీద యీవిభాగం రద్దుచేయబడడంవల్ల 19 మంది ఉద్యోగులకు దెబ్బతగులనున్నట్లు తెలుస్తున్నది

ఉద్యోగంనుండి తొలగింపబడే వారిలో తెలంగాణ ప్రాంతానికి చెందిన ఇద్దరు ఫొటోగ్రాఫర్లు కూడా ఉన్నారు

బహుళా వ్యయకర్తన ప్రతిపాదన క్రింద మాస్ కమ్యూనికేషన్స్‌విభాగం రద్దుచేయబడుతుండవచ్చును ఇందువల్ల తెలుగు పబ్లిసిటీ ఆఫీసర్ గా ఉంటున్న శ్రీకుందుర్తి నరసింహారావు, అసిస్టెంటు డైరెక్టరు హోదాలోఉన్న శ్రీ మహారాజ కర్ణ అను వారు తొలగింపబడగలరనీ హిందీ పబ్లిసిటీ ఆఫీసర్ గా ఉంటున్న శ్రీ కమల్ ప్రసాద్ కమల్, ప్రొడక్షన్ ఆఫీసర్ గా ఉంటున్న శ్రీ ఎం వి నారాయణరావు రివర్టు చేయబడగలరనీ తెలుస్తున్నది తెలంగాణ ప్రాంతంనుండి నియమింపబడిన తాత్కాలిక ఉద్యోగస్తులు యిద్దరు- ఫొటోగ్రాఫర్లు-తొలగింపబడుతున్నారు

నాల్గు నెలలనుండి ఖాళీగాఉంటున్న తెలుగు రీడరుపదవిని రద్దుచేయకుండా ఉంచితే సాధారణోద్యోగులలో రిక్రూటింగుమెంటు ఉండదనీ, లేకపోతే మరో ఉద్యోగి రిక్రూటింగావలసివస్తుందనీ తెలుస్తున్నది

లాల్‌దర్వాజాలో కాపుసారాయి పట్టుబడి

హైద్రాబాద్, జూన్ 20

అసిస్టెంట్ కమిషనర్ శ్రీదేవా సింగ్ నాయకత్వాన చార్మినార్ పోలీసులు మొన్న లాల్‌దర్వాజాలో సత్తెయ్య అనునాతని ఇల్లు సోదాచేసి 22 గ్యాలన్ల కాపుసారాయిని పట్టుకున్నారు ఆసారాయి 2 మోటారు ట్యూబుల్లో దాచబడింది ఎక్కడికో చేరవేయబడనున్నది కూడా సత్తెయ్యను అరెస్టుచేశారు.

6వ మహత్తర సంయుక్త వారము

నేడు సా॥ 7-0 గం॥ విడుదల

క్రిష్ణ లో

(చార్‌మినార్ దగ్గర, హైద్రాబాద్)

శ్రీ ధనశాయ్ ఫిల్మ్స్ వారి

బ్రహ్మచారి

(తెలుగు)

చా॥ జానకి, జగ్గయ్య, గిరిజ, రేలంగి, గుమ్మడి, చదలవాడ,

చిత్ర సికింద్రాబాదు

రహత్ హైద్రాబాదు

గమనిక - ప్రజల సౌకర్యముకొరకు రాయల్ నుండి క్రిష్ణాటాకీసుకు మార్చనైనది

చౌదరి వరంగల్

1m8 నేషనల్ ఆర్ పిక్చర్స్ రిలీజ్.

నేడు సా॥ 7-0 గం॥ నుండి మహత్తరమైన విడుదల.

మహత్తర సన్నివేశములతో ప్రతివారిని ఆకర్షించు ఉత్తమ కథానిక.

అన్నపూర్ణ వారి

దొంగరాముడు

[తెలుగు]

చా॥ నాగేశ్వరావు, సావిత్రి, రేలంగి, జమున, ఆర్. నాగేశ్వరరావు

సాగర్ టాకీస్

హైద్రాబాదు

ఆల్ ఇండియా ఫిల్మ్ కార్పొరేషన్ విడుదల

(Trupix)

నేడు సా॥ 7-0 గం॥ గొప్ప విడుదల.

షేరూ పాత్ర నటించిన అశోక్‌కుమార్‌ను నేడే తెరపైన తప్పక చూడండి.

ఎన్. పి. పిక్చర్స్ షేరూ



చా॥ నళినీజయవంత్, జాగీర్దార్, ఓంప్రకాశ్. మదన్‌పూరి, అనూప్‌కుమార్.

డైరెక్షన్ శక్తిసామంత్ సంగీతం: మదన్‌మోహన్.

లిబర్టి హైద్రాబాదు. రాయల్ హైద్రాబాదు.

శ్రీరామా పిక్చర్స్ విడుదల.

(Truji)

జంటనగరములలో నేడే సా॥ 7-0 గంటలకు గొప్పవిడుదల

ప్రేక్షకులనుద్రిక్తులచేయు ఉత్తమ చిత్రము

శ్రావ్యమైన సంగీతము, ఇంపైన పాటలతో నిండిన కథానిక

నవకళా నికేతన్‌వారి మోహిని

తారలు: *నిరుపరాయ్ *సాహుమోడక్ *రాజ్‌కుమార్ *రూప్‌కుమార్ *క్రిష్ణకుమారి *సుందర్ మరియు *పద్మిల

దర్శకత్వం: రామ్‌లాల్ దేశాయ్ సంగీతం ఎస్. దత్త.

ప్రభాత్ హైద్రాబాద్ ✕ ప్యారడైజ్ సికింద్రాబాద్

మరియు రమేష్ నిజామాబాదు.

నేడు 2 ఆటలు సాయంత్రం 7-0 మరియు 10-0 గంటలకు

రాజశ్రీ పిక్చర్సు విడుదల

(Cima)

Edited Printed & Published by N Narottam Reddy M A. For the Golkonda Patrika Ltd at the Golkonda Press Hyderabad